తెలుగుకలం

TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

అనంతపురం | కర్నూలు | కడప | చిత్తూరు | ప్రకాశం | గుంటూరు | విజయవాడ | హైదరాబాద్

సంపుటి : 01 సంచిక : 89 ఎడిటర్. అచుకట్ల ఖాదర్ బాషా పేజిలు : 08 ఆదివారం 01 - 11 - 2026వెల రూ. 2 రూ/

ఆంధ్రప్రదేశ్‌కి మరో తుపాను ముప్పు



- బంగాళాఖాతంలో వాయుగుండం
- బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడింది
- నేటి సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉంది
- ఈ క్రమంలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు

అమరావతి :

అర్నబ్ తుపాను నష్టం నుంచి కోలుకోక ముందే ఏపీకి మరో తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడగా అండమాన్ సముద్ర ప్రాంతంలో కేంద్రీకృతమైంది. రానున్న 12 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. నేడు (ఆదివారం) సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏపీ తీరం వైపు చేరుకునే అవకాశం ఉంది.బంగాళాఖాతంలో వాయుగుండం ప్రస్తుతం శ్రీవిజయపురానికి 330 కిలోమీటర్లు, నికోబార్‌కు 300 కిలోమీటర్లు, చెన్నైకి తూర్పు-ఆగ్నేయ దిశలో 1140 కిలోమీటర్లు, మచిలీపట్నానికి ఆగ్నేయ దిశలో 1200 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. ఈ ప్రభావంతో వచ్చే మూడ్రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. నేడు (ఆదివారం) కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. అదేవిధంగా - మిగతా 2 లో

ఔరంగజేబ్ సమాధి తొలగింపుకు ముహూర్తం ఖరారు

- మంత్రి నితేశ్ రాణే
- ఔరంగజేబ్ సమాధి తొలగింపుపై మళ్లీ రాజుకున్న వివాదం
- సమాధి కూల్చివేతకు గడువు నిర్ణయించామన్న మంత్రి నితేశ్ రాణే
- ఆ తేదీని సరైన సమయంలో ఫడ్నవీస్ ప్రకటిస్తారని వెల్లడి



2 లో..

ఏపీలో నేడు మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ప్రతి పోలింగ్ కేంద్రంపై కెమెరా నీడ!
- ఆంధ్రప్రదేశ్‌లో పుర, నగర పాలక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- 36,351 మంది పోలీసులతో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ బందోబస్తు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు లేదా వెబ్‌కాస్టింగ్
- దాదాపు 75 వేల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు
- ఓటర్లు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఈసీ పిలుపు



అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో పురపాలక, నగర పాలక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అనిల్ పునేతా వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని కెమెరాల నిఘా పరిధిలోకి తీసుకొచ్చామని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశంలో పూర్తి వివరాలు అందించారు.రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్థానిక ఎన్నికల కోసం 36,351 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్, నార్మల్‌గా వర్గీకరించారు. హైపర్ సెన్సిటివ్ కేంద్రాల్లో 1o4 (ఒక అధికారి, నలుగురు సిబ్బంది), సెన్సిటివ్ కేంద్రాల్లో 1o3 పద్ధతిలో భద్రత కల్పిస్తున్నారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు, భద్రత కోసం 1,543 రూట్ మొబైల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటితో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించేందుకు డీఎస్పీ, అదనపు ఎస్పీల ఆధ్వర్యంలో ఫ్లైకింగ్ ఫోర్సులు, స్పెషల్ ఫ్లైకింగ్ ఫోర్సులను అందుబాటులో - మిగతా 2 లో



రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది

- వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్
- రాప్తాడు పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై కిరాతక దాడి
- ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి, నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ
- బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం
- ఘటనపై విస్తృత దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, నిందితుడి కోసం గాలింపు

అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' నడుస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన కిరాతక దాడి ఘటన, టీడీపీ కూటమి పాలనలో - మిగతా 2 లో

తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన

- పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్
- అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో ఐదు రోజుల వర్ష సూచన
- నేటి నుంచి నవంబర్ 4 వరకు వానలు కురిసే అవకాశం
- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం - మిగతా 2 లో



నింగిలోకి దూసుకెళ్లిన ఎన్‌వీఎస్-03 శాటిలైట్

- ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో
- భారత నావిగేషన్ వ్యవస్థ 'నావ్‌ఐసీ'కి పెరగనున్న బలం
- కనీస కార్యాచరణకు అవసరమైన 4 ఉపగ్రహాల మైలురాయి పూర్తి
- దేశీయంగా అభివృద్ధి చేసిన అణు గడియారం ఈ ఉపగ్రహంలో
- పౌర, సైనిక అవసరాలకు స్వదేశీ నావిగేషన్ సేవలు బలోపేతం

ఢిల్లీ :

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. - మిగతా 2 లో

బంగ్లాదేశ్‌లో మళ్లీ భారత్ వ్యతిరేక నినాదాలు

- తారిఖ్ రెహ్మాన్ ప్రభుత్వంపై ఎన్‌సీపీ నిరసన
- విద్యుత్ కోతలు, గ్యాస్ కొరతపై ప్రజాగ్రహం
- బంగ్లాదేశ్ హోం, ఇంధన మంత్రుల రాజీనామాకు డిమాండ్
- గంగా జలాల ఒప్పందంపై నహీద్ ఇస్లాం హెచ్చరిక



ఢిల్లీ :

బంగ్లాదేశ్‌లో మరోసారి భారత్ వ్యతిరేక నినాదాలు మార్మోగాయి. దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ కోతలు, ఇంధనం, గ్యాస్ - మిగతా 2 లో

రాప్తాడులో ఉన్మాది రాక్షసత్వం

- పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి
- అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలో దారుణం చోటు చేసుకుంది
- ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ముఖంపై ఓ ఉన్మాది రంపంతో దాడి చేశాడు



అనంతపురం :

అనంతపురం జిల్లా రాప్తాడులో ఉన్మాది రెచ్చిపోయాడు. చెట్లు నరికే రంపం మిషన్‌తో విద్యార్థినిపై విరుచుకుపడ్డాడు. తరగతి గదిలోకి వెళ్లి విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ దారుణ - మిగతా 2 లో

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి కోసం రూ.120 కోట్లు

- మంత్రి సీతక్క కీలక నిర్ణయం
- ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు
- నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు
- ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు
- బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు
- స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం

హైదరాబాద్ :

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ. 120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు.రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు - మిగతా 2 లో

ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా



- ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్
- బ్యాంకు ఆస్తుల విలువను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారని ఆరోపణ
- రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వస్తే నిబంధనలు మార్చడంపై ప్రశ్నలు
- ఉద్యోగుల ఆందోళనలను కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపాటు

హైదరాబాద్ :

ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర - మిగతా 2 లో

మూడేళ్లు గడుస్తున్నా పనులు ముందుకు కదలడంలేదు

- కొడంగల్‌లో డీకే అరుణ
- పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల పనులు ఎక్కడివక్కడే ఉన్నాయన్న డీకే అరుణ
- పరిహారం ఇవ్వకుండా ఇళ్లు ఖాళీ చేయించడంపై సీఎంకు ప్రశ్న
- పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్

హైదరాబాద్ :

తెలంగాణ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ - మిగతా 2 లో

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
ఆదివారం 01 - 11 - 2026

సంపాదకీయం

పిలుపు మంచిదే!

న్యూఢిల్లీలో నవంబరు 20--22 తేదీలలో షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) చర్చా కార్యక్రమం ఒకదానిలో పాల్గొనవలసిందిగా పాకిస్థాన్‌ను భారత్ ఆహ్వానించింది. ఎస్సీవోలోని మిగతా సభ్యదేశాలన్నింటినీ పిలవడంలో భాగంగానే ఈ 'సివిలైజేషనల్ డైలాగ్'లో పాలుపంచుకోమంటూ పాకిస్థాన్ సాంస్కృతిక శాఖామంత్రి ఔరంగజేబ్ ఖాన్‌కూ పిలుపు వెళ్ళింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా గత ఏడాది మే నెలలో ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన అనంతరం, పాకిస్థాన్ సీనియర్ మంత్రిని భారతదేశం ఆహ్వానించడం ఇదే ప్రథమం. పాకిస్థాన్ మంత్రి ఒకరు మన దేశానికి వచ్చింది 2023 మే నెలలో. గోవాలో జరిగిన ఎస్సీవో విదేశాంగ మంత్రుల సదస్సుకు బిలావల్ భుట్టో హాజరైనారు. ఇప్పుడు ఔరంగజేబ్ సరేనంటారా, కాదంటారా అన్నది వేరే విషయం.ఎస్సీవో సభ్యదేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంచడం, సాంస్కృతిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ఉమ్మడి వారసత్వాన్ని పెంపొందించడం, కళ, సాహిత్యం, ప్రాచీన నాగరికతా సంప్రదాయాలు ప్రదర్శించడం ఈ సివిలైజేషనల్ డైలాగ్ ప్రధాన లక్ష్యాలు. గత ఏడాది తియాంజిన్‌లో జరిగిన ఎస్సీవో శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాగరికతల మధ్య సంభాషణ అవసరాన్ని గుర్తుచేసి, ప్రతిపాదిస్తే, ఇటీవల తజకిస్థాన్‌లో జరిగిన మరో సమావేశంలో ఈ కార్యక్రమానికి భారతదేశం ఆతిథ్యం ఇస్తుందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ ప్రకటించారు. మనమే నిర్ణయించి, నిర్వహిస్తున్న కార్యక్రమం కనుక దీనికి పాకిస్థాన్‌ను ఆహ్వానించడం సముచితం. గత నెలలో షాంఘై సహకార సంస్థ జాతీయ సమన్వయకర్తల మూడురోజుల సమావేశం ఇస్లామాబాద్‌లో జరిగినప్పుడు భారతదేశం నుంచి విదేశాంగశాఖ సీనియర్ అధికారి అలోక్ డిమ్రీ అందులో పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత మన బృందం పాకిస్థాన్ వెళ్ళడం ఆ విధంగా ఎస్సీవో ఛత్రం కిందే జరిగింది. దీనికి రెండేళ్ళముందు భారత విదేశాంగమంత్రి జైశంకర్ పాకిస్థాన్‌లో అడుగుపెట్టి, కొందరు సీనియర్ పాకిస్థానీ నాయకులతో సమావేశమైనది కూడా ఎస్సీవో సదస్సు సందర్భంలోనే. తొమ్మిదేళ్ళలో పాకిస్థాన్‌ను సందర్శించిన మొదటి భారత విదేశాంగమంత్రి ఆయన.ఐదురోజుల క్రితమే ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్‌ను భారత్ చెడామడా ఏకేసింది. భారత్‌లో మతస్వేచ్ఛ గురించి పాకిస్థాన్ చేసిన విమర్శలకు ప్రతిస్పందిస్తూ, 1999 కార్గిల్ ఘర్షణలో మరణించిన తమ సైనికుల దేహాలను పాకిస్థాన్ వెనక్కుతీసుకోకపోతే భారతసైన్యమే సైనిక లాంఛనాలతో, ఇస్లామిక్ సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేసింది. అటువంటి దేశం విశ్వాసాలు, మతం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదంటూ తప్పుబట్టింది. ప్రతీ సందర్భాన్నీ, ప్రతీ వేదికనూ ఉభయదేశాలూ పరస్పర విమర్శలకు వాడుకొనే వాతావరణం నేడు నెలకొని ఉంది. గతంలో మాదిరిగా ఉద్రిక్తతలు రేగిన తరువాత చర్చలకు ఉపక్రమించడం పూర్తిగా నిలిచిపోయింది. 2016 నుంచి ఉన్నతస్థాయి చర్చలంటూ జరపకపోవడంతో భారతదేశం దీనిని ఒక దౌత్యవిధానంగా అమలు చేస్తున్నదని అనిపించడం సహజం. భారత్ నుంచి జరిగే ప్రతీ శాంతిప్రయత్నానికీ పాక్ సైనికశక్తి అడ్డుపడటం, ఇక్కడ ఉగ్రదాడులు జరుగుతూండటం చూస్తూనే ఉన్నాం. భారతదేశంతో శాంతి తన అధిపత్యానికి ప్రమాదమని పాక్ సైన్యం భావిస్తూంటే, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు చేష్టలుడిగి చూస్తున్నాయి. పఠాన్‌కోట్ దాడి తరువాత తన వ్యూహాన్ని మార్చుకున్న భారత్, ఆపరేషన్ సిందూర్‌తో దాని అణు హెచ్చరికల డొల్లతనాన్ని బట్టబయలు చేసింది. ప్రతీ ఉగ్రవాద చర్యకూ వ్యతిరేకచర్య తప్పదని రుజువుచేసింది. అయితే, అణ్వాయుధాలున్న రెండు ఇరుగుపొరుగు దేశాల మధ్య దౌత్యంకోసం ఒక తలుపు తెరిచివుండటం ఉభయదేశాలకు అవసరం. కొత్త సంక్షోభాలు తలెత్తినప్పుడు, పొరపాట్లకు తావులేకుండా వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికీ, పరిష్కరించడానికీ ఒక మార్గం ఉండాలి. సంబంధాలు ఘనీభవించి ఉన్న తరుణంలో, ఈ నామమాత్రపు ఆహ్వానాలు, రాకపోకలు పెద్ద మార్పును తీసుకురాకపోవచ్చు, కానీ ఎటువంటి సంబంధాలు లేని పూర్తి తెగదెంపులస్థితి కంటే కొద్దోగొప్పో సంప్రదింపులు, అడపాదడపా పలకరింపులు ఉండటమే మంచిది.

ఏపీలో నేడు మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి - ఉంచారు. పల్నాడు వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ఏపీ స్పెషల్ పోలీస్‌కు చెందిన 130 ప్లటూన్లను మోహరించారు. డీజీపీ కార్యాలయం నుంచి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, క్విక్ రియాక్షన్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయని పునేఠా వివరించారు.ఎన్నికల ప్రక్రియపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇప్పటికే 6,600 పోలింగ్ లొకేషన్లలో 12,000 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 5,500 సమస్యాత్మక (సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్) కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కెమెరాలు లేని చోట్ల వీడియోగ్రఫీ, అది కూడా సాధ్యం కాని మారుమూల ప్రాంతాల్లో ల్యాప్‌టాప్‌ల ద్వారా వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రం లోపల, బయట జరిగే ప్రతి కదలికను రికార్డు చేస్తామని అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలు చివరి నిమిషంలో వచ్చినా, సాధ్యమైనంత వరకు అన్ని కేంద్రాలను నిఘా పరిధిలోకి తెచ్చేందుకు కట్టుబడి ఉన్నామని పునేఠా పేర్కొన్నారు.రాష్ట్రంలోని 13 కార్పొరేషన్లు, 70 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కార్పొరేషన్ మేయర్/చైర్‌పర్సన్ పదవులకు 153 మంది, మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులకు 367 మంది పోటీలో ఉన్నారు. కార్పొరేషన్లలోని 922 వార్డులకు 3,773 మంది, మున్సిపాలిటీల్లోని 2,382 వార్డులకు 6,669 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం మీద వార్డు పదవుల కోసం 9,642 మంది పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు దాదాపు 75 వేల మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. పోలింగ్ సిబ్బంది ఇప్పటికే డిస్పాచ్ కేంద్రాల నుంచి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం వివరాలను మీడియాకు వెల్లడిస్తామని ఎస్ఈసీ తెలిపింది.పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచాల్సిన అవసరం ఉందని ఎస్ఈసీ అనిల్ పునేఠా అభిప్రాయపడ్డారు. ఓటర్లలో చైతన్యం పెంచేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించామన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు.కాగా, రాష్ట్రంలోని 8 మున్సిపాలిటీలు (పిడుగురాళ్ల, గుడిజాల, దాచేపల్లి, దార్సి, పలమనేరు, ప్రొద్దుటూరు, రాయచోటి, కమలాపురం) ఏకగ్రీవం అయినందున అక్కడ ఎన్నికలు జరగడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎక్కువ కాలం అమల్లో ఉంటే అభివృద్ధి పనులు కుంటుపడతాయని, అందుకే ఈ ప్రక్రియను త్వరగా ముగించడం అందరికీ శ్రేయస్కరమని పునేఠా పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి మరో తుపాను ముప్పు

మొదటిపేజీ తరువాయి - మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు చెప్పారు.ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అధికారులు వివరించారు. అలాగే తూర్పు గోదావరి, కోనసీమ, నంద్యాల, కడప జిల్లాల్లో భారీ వర్షాలు, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన వెల్లడించారు. ఈ క్రమంలో తీరం వెంబడి 45 కిలోమీటర్ల నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇది తుపానుగా మారితే... మురాసు తుపానుగా పేరు పెట్టే అవకాశముంది.ఈ క్రమంలో సీఎం చంద్రబాబు సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కేంద్రంలో ఉన్నతాధికారులతో వాతావరణ పరిస్థితులు, ఆర్నబ్ తుపాను అనంతరం కొనసాగుతున్న పునరుద్ధరణ పనులపై సమీక్షించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం రేపటికి (ఆదివారం) తుపానుగా బలపడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరో తుపాను ప్రభావంతో గుంటూరు దిగువన ఉన్న దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశముందని తెలియజేశారు.ఈ నేపథ్యంలో స్పందించిన చంద్రబాబు నవంబర్ 2, 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమీక్షలో ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్‌తో పాటు విద్యుత్, విపత్తుల నిర్వహణ శాఖల అధికారులు, వివిధ టెలికాం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన

మొదటిపేజీ తరువాయి - అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నేటి నుంచి నవంబర్ 4వ తేదీ వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో



వార్నింగ్ జారీ చేసింది.వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది. దీని ప్రభావంతో ఈరోజు సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడతాయని అంచనా వేసింది.ముఖ్యంగా నవంబర్ 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నవంబర్ 2న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో, నవంబర్ 3న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు మెరుపుల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు సూచించారు.

రాప్తాడులో ఉన్మాది రాక్షసత్వం

మొదటిపేజీ తరువాయి - ఘటనతో పాఠశాల ప్రాంగణం అంతా విద్యార్థుల హాహాకారాలతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దారుణ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకేశ్, అనిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడు పారిపోతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాప్తాడు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన ఫోరెన్సిక్ బృందం తరగతి గదిని పరిశీలించింది.రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దారుణం జరిగింది. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఉన్మాది దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. చెట్లు నరికే రంపం మెషిన్‌తో తరగతి గదిలోకి ప్రవేశించి ఉన్మాదిలా ఊగిపోయాడు. విద్యార్థిని ముఖం, ఒంటిపై ఎక్కడికక్కడ నరికాడు. ఆ దాడితో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని ప్రాణాపాయస్థితిలోకి వెళ్లింది. అడ్డుకోబోయిన మరో విద్యార్థిని కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. రక్తపు మడుగులో పడిఉన్న ఇద్దరినీ స్థానికులు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థినికి ఎమర్జెన్సీ వార్డు ఆపరేషన్ థియేటర్‌లో శస్త్రచికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం విద్యార్థినిని మంత్రి సత్యకుమార్ పర్యవేక్షణలో బెంగళూరు ఆస్పత్రికి అధికారులు తరలిస్తున్నారు. అనంతపురం ఆస్పత్రిలో విద్యార్థిని కుటుంబ సభ్యులతో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు.ఉన్మాది సృష్టించిన విధ్వంసానికి తరగతి గది మొత్తం రక్తంతో తడిచిపోయింది. విద్యార్థుల పుస్తకాలు, బ్యాగులు ఎక్కడికక్కడ చెల్లాచెదురయ్యాయి. తరగతి గదిలో ఎటు చూసినా భయానక పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థుల హాహాకారాలతో స్కూల్ మొత్తం భీతిల్లింది. ఉన్మాది ఘాతుకంతో మిగితా విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పాఠశాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. మరో వైపు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి వద్ద బాధితుల తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. మరోవైపు దాడి జరిగిన తరగతి గదిని ఫోరెన్సిక్ బృందం పరిశీలించింది. ఘటనాస్థలిలో దాడికి ఉపయోగించిన రంపం మెషీన్‌ను స్వాధీనం చేసుకుంది.రాప్తాడు ఘటనలో ఉన్మాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఘటన అనంతరం నిందితుడు ధర్మవరం వైపు వెళ్తుండగా పట్టుకున్నట్లు సమాచారం. దుండగుడిని ధర్మవరం మండలానికి చెందిన యువకుడిగా గుర్తించారు. బాలికకు సమీప బంధువే దాడికి పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు.ఉన్మాది దాడి ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల తరగతి గదిలో రంపంతో అత్యంత అనుమానుషంగా దాడి చేయడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తీవ్ర గాయాల పాలైన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న చికిత్స గురించి సీఎం అధికారులతో మాట్లాడారు. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.రాప్తాడు ఘటన బాధితురాలి తల్లితో సీఎం చంద్రబాబు ఫోనులో మాట్లాడారు. బాధిత విద్యార్థిని తల్లితో ఫోనులో మాట్లాడి సీఎం చంద్రబాబు ధైర్యం చెప్పారు. ధైర్యంగా ఉండాలని, నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని బాలిక తల్లికి భరోసా ఇచ్చారు. విద్యార్థినికి అందుతున్న వైద్యంపై ఎమ్మెల్యే పరిటాల సునీతతో సీఎం మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఉన్మాది దాడిలో గాయపడిన మరో విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. ఇద్దరికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.రాప్తాడు ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. నిందితుడిని తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. తరగతి గదిలో రక్తపు మడుగులో ఉన్న చిన్నారిని చూసి కన్నీళ్లు ఆగడం లేదని, గుండె బరువెక్కిందని మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే ఉన్మాదులను ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. ఆడపిల్లలు, మహిళల వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడేలా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తప్పవని లోకేశ్ హెచ్చరించారు.“పిల్లలకు మ్యాథ్స్ క్లాస్ చెబుతుండగా ఓ దుండగుడు లోపలికి వచ్చాడు. ఏదో పరికరం తీసుకొచ్చాడు. నేరుగా అమ్మాయి వద్దకు వచ్చి దాడి చేశాడు. నేను షాక్‌లోకి వెళ్లిపోయా. పిల్లలంతా తరగతి నుంచి చూసి భయపడి పారిపోయారు. అసలు ఆ సమయంలో ఏం జరుగుతోందో అర్థం కాలేదు. నిందితుడి ముఖాన్ని గుర్తించలేకపోయా.విద్యార్థినిపై అమానుష దాడిపై హోంమంత్రి అనిత స్పందించారు. అనంతపురం జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని అధికారుల నుంచి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని అధికారులకు హోంమంత్రి ఆదేశించారు. దారుణ ఘటనపై స్పందించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ గాయపడిన విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బాధిత విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు.

రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది

మొదటిపేజీ తరువాయి - నెలకొన్న అరాచక పరిస్థితులకు అద్దం పడుతోందని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.“రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తరగతి గదిలోనే ఒక విద్యార్థినిపై రంపంతో జరిగిన కిరాతక దాడి టీడీపీ కూటమి పాలనలో శాంతిభద్రతలు ఎంతగా విఫలమయ్యాయో స్పష్టం చేస్తోంది. ఒక ప్రభుత్వ పాఠశాలలోకి దుండగుడు స్వేచ్ఛగా ఎలా ప్రవేశించి, ఒక బాలికపై ఇంత దారుణంగా దాడి చేయగలిగాడు? విద్యాసంస్థల్లో కూడా పిల్లలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది” అని జగన్ పేర్కొన్నారు. బాధితురాలిని కాపాడే ప్రయత్నంలో మరో విద్యార్థిని కూడా గాయపడటం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పాలనను పక్కనపెట్టి, రాజకీయ కక్ష సాధింపులు, 'రెడ్ బుక్' పాలనకే ప్రాధాన్యం ఇస్తోందని, దీనివల్లే నేరస్థులు చట్టమంటే భయం లేకుండా రెచ్చిపోతున్నారని జగన్ ఆరోపించారు. గాయపడిన విద్యార్థినులకు తక్షణమే అత్యుత్తమ వైద్యం అందించాలని, వారి కుటుంబాలకు ప్రభుత్వం ధైర్యం చెప్పాలని డిమాండ్ చేశారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి, పారదర్శక విచారణ ద్వారా కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలపై తక్షణమే సమీక్ష జరపాలని,ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేశ్ పూర్తి బాధ్యత వహించాలని జగన్ అన్నారు.

నింగిలోకి దూసుకెళ్లిన ఎన్‌వీఎస్-03 శాటిలైట్

మొదటిపేజీ తరువాయి - దేశీయ నావిగేషన్ వ్యవస్థ 'నావ్‌ఐసీ'ను బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టిన ఎన్‌వీఎస్-03 ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఆంధ్రప్రదేశ్‌లోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శుక్రవారం రాత్రి 11:51 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.ప్రయోగం జరిగిన దాదాపు 20 నిమిషాల తర్వాత, 2,250 కిలోల బరువున్న ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని రాకెట్ విజయవంతంగా నిర్దేశిత జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టింది. ఈ విషయాన్ని ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ ధ్రువీకరించారు. రాకెట్‌లోని అన్ని వ్యవస్థలు అద్భుతంగా పనిచేశాయని, ఉపగ్రహం ఆరోగ్యంగా ఉందని ఆయన తెలిపారు.ఈ ప్రయోగ విజయంతో, నావ్‌ఐసీ వ్యవస్థ సమర్థంగా పనిచేయడానికి అవసరమైన కనీస నాలుగు ఉపగ్రహాల మైలురాయిని ఇస్రో చేరుకుంది. ఇది దేశీయ స్థాననిర్ణయ, నావిగేషన్, టైమింగ్ సేవలకు భరోసా నిస్తుంది. ఈ ఉపగ్రహంలో దేశీయంగా అభివృద్ధి చేసిన అణు గడియారాన్ని అమర్చడం మరో విశేషం. ఇప్పటికే ఉన్న ఎల్5, ఎస్-బ్యాండ్ సిగ్నళ్లతో పాటు కొత్తగా ఎల్1 ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లోనూ ఇది సిగ్నళ్లను ప్రసారం చేస్తుంది. దీనివల్ల భారత భూభాగంతో పాటు, దేశ సరిహద్దుల నుంచి 1,500 కిలోమీటర్ల వరకు నావిగేషన్ సేవలు అందుబాటులోకి వస్తాయి.గతంలో మొదటి తరం ఉపగ్రహాల జీవితకాలం ముగియడం, అణు గడియారాల్లో సమస్యలు రావడం, ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ప్రొపల్షన్ సమస్యతో విఫలం కావడం వంటి అడ్డంకులను అధిగమించి ఇస్రో ఈ విజయాన్ని సాధిం చింది. కేవలం 56 రోజుల వ్యవధిలోనే మరో జీఎస్ఎల్వీ ప్రయోగాన్ని చేపట్టడం ఇస్రో సామర్థ్యానికి నిదర్శనం.ప్రస్తుతం ఉపగ్రహం తన ఆన్‌బోర్డ్ ఇంజిన్ల సాయంతో తదుపరి కక్ష్య పెంపు విన్యాసాలు చేపడుతుంది. అనంతరం తుది పరీక్షల తర్వాత ఇది నావ్‌ఐసీ వ్యవస్థలో సేవలు అందించడం ప్రారంభిస్తుంది. రహదారి, సముద్ర నావిగేషన్, విపత్తు నిర్వహణ, వ్యవసాయం వంటి పౌర అవసరాలతో పాటు, సైనిక వ్యూహాత్మక అవసరాలకు కూడా నావ్‌ఐసీ వ్యవస్థ అత్యంత కీలకం కానుంది.

ఔరంగజేబ్ సమాధి తొలగింపుకు ముహూర్తం ఖరారు

మొదటిపేజీ తరువాయి - మహారాష్ట్రలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి అంశం మరోసారి రాజకీయ వేడిని రాజేసింది. ఔరంగజేబ్ సమాధిని తొలగించేందుకు ఇప్పటికే గడువు నిర్ణయించామని, అయితే ఆ తేదీని ప్రస్తుతం రహస్యంగా ఉంచుతున్నామని రాష్ట్ర మంత్రి నితేశ్ రాణే సంచలన ప్రకటన చేశారు. ఈ వ్యాఖ్యలతో సమాధి తొలగింపు వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది.ఛత్రపతి శంభాజీ నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో నితేశ్ రాణే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఔరంగజేబ్ సమాధిని తొలగించడానికి గడువు ఖరారైంది. ఆ తేదీ ఏంటనేది ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తెలుసు. సరైన సమయంలో ఆయనే ఆ తేదీని ప్రకటిస్తారు” అని పేర్కొన్నారు.ఔరంగజేబ్ సమాధిని తొలగించాలనే డిమాండ్ మహారాష్ట్రలో కొత్తదేమీ కాదు. 2025 మార్చిలో బీజేపీ నాయకులు, పలు హిందుత్వ సంస్థలు ఈ డిమాండ్‌ను బలంగా వినిపించాయి. అప్పట్లోనూ మంత్రి నితేశ్ రాణే ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన చేసిన ప్రకటనతో ఈ వివాదం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి కోసం రూ.120 కోట్లు

మొదటిపేజీ తరువాయి - నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



బంగ్లాదేశ్‌లో మళ్లీ భారత్ వ్యతిరేక నినాదాలు

మొదటిపేజీ తరువాయి -

కొరతపై ప్రధాని తారిఖ్ రెహ్మాన్ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి. హోం, ఇంధన శాఖల మంత్రులు రాజీనామా చేయాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనల్లో భాగంగా నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) నిర్వహించిన భారీ ర్యాలీలో భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢాకాలోని నేషనల్ మ్యూజియం ఎదుట శుక్రవారం ఈ ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీపీ కన్వీనర్ నహీద్ ఇస్లాం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. 'ఢిల్లీ కాదు.. ఢాకా' అంటూ నేతలు నినాదాలు చేయగా, సభకు హాజరైనవారు 'ఢాకా.. ఢాకా' అంటూ స్పందించినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమైన వీడియోలు చూపించాయి. 2024లో షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించిన విద్యార్థుల ఉద్యమం నుంచి ఎన్‌సీపీ ఆవిర్భవించింది. ర్యాలీలో నహీద్ ఇస్లాం భారత్‌పై ఆరోపణలు చేశారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా భారత్ కుట్రలు చేస్తోందని, సరిహద్దుల్లో హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. అసోం, పశ్చిమ బెంగాల్‌లో ముస్లింలపై వేధింపులు జరుగుతున్నాయని, ఢిల్లీలో మసీదులను కూల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలకు ఆధారాలను ఆయన చూపలేదని కథనం వెల్లడించింది. గంగా జలాల ఒప్పందాన్ని న్యాయంగా పునరుద్ధరించకపోతే మరోసారి ఆందో

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
ఆదివారం 01 - 11 - 2026

ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మతోన్మాద కూటమి ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలి డి. జగదీష్

అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : అనంతపురం నగరంలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐటీయూసీ) ఆవిర్భావ దినోత్సవ వార్షికోత్సవాలు అక్టోబర్ 31న అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. నగరవ్యాప్తంగా పలు కీలక కేంద్రాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, కేక్ కటింగ్ వేడుకలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. పాతూరు హమాలి యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ డి. జగదీష్ జెండాను ఆవిష్కరించగా, తపాలా వనం వద్ద లారీ యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు నారాయణస్వామి జెండా ఎగురవేశారు. అలాగే సప్తగిరి సర్కిల్‌లోని ఆటో యూనియన్ స్టాండ్ వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి జే. రాజారెడ్డి జెండాను ఆవిష్కరించి, కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో నాయకులు మాట్లాడుతూ, చికాగో పోరాట స్ఫూర్తితో కార్మికుల హక్కుల రక్షణ కోసం, బ్రిటిష్ పాలకులను తరిమికొట్టడంలోనూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ చురుగ్గా పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. కార్మిక చట్టాలను సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించిన ఘనత ఈ సంస్థకే దక్కుతుందని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్మికులందరూ తమ ఓటు హక్కుతో ఈ మతోన్మాద కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు డిమాండ్లను ఈ వేడుకల సందర్భంగా ఏఐటీయూసీ నేతలు ప్రభుత్వం ముందుంచారు. శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, 8 గంటల పని విధానాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం



అందజేయాలని, ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ కార్మికులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేక నిధులతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆశా, అంగన్‌వాడీ, విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్మికుల పిల్లలకు ఉచిత విద్యతో పాటు "గుడిసెకు బదులు ఇల్లు" నినాదంతో ప్రతి కార్మిక కుటుంబానికి నివాస సదుపాయం కల్పించాలని, చదువుకున్న యువత రాజకీయాల్లోకి వచ్చి రాణించాలని కోరారు. నగర జనాభాకు అనుగుణంగా మున్సిపల్ పార్మికుల సంఖ్యను పెంచడంతో పాటు వారికి అవసరమైన పనిముట్లు అందించాలని, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు తీర్చాలని నాయకులు ఒత్తిడి తెచ్చారు. స్కూల్ వాచ్‌మెన్ల జీతాలు పెంచడం, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, హమాలీలకు కూలి రేట్లు పెంపు, ఆర్టీసీ కార్గో హమాలీల సమస్యల పరిష్కారం, ఆర్టీసీ ప్రైవేటీకరణను నిలిపివేయడం మరియు ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే డిఏ విడుదల చేయడం వంటి డిమాండ్లపై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని శానిటేషన్ సెక్రటరీ గడ్డ సమస్యలను తక్షణమే తీర్చాలని కోరారు. నగరంలో ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రాజేష్ గౌడ్, కొత్తూరు హమాలి యూనియన్ కార్యాలయం వద్ద నగర ప్రధాన కార్యదర్శి వి. కృష్ణుడు, ఆర్టీసీ కార్గో కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నగర అధ్యక్షులు జి. చిరంజీవి ఆధ్వర్యంలో కూడా జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్లు సి. రాజు, ఎస్. సి. ఎం. భాషా, వెంకటేష్, కృష్ణ నాయక్, లారీ



యూనియన్ కార్యదర్శి వెంకటేష్, మెడికల్ యూనియన్ అధ్యక్షులు మనోహర్, ఆర్టీసీ క్వార్టర్స్ యూనియన్ అధ్యక్షులు నాగరాజ్, హమాలి యూనియన్ అధ్యక్షులు అక్బర్ వలితో పాటు వివిధ అనుబంధ యూనియన్ల నాయకులు మురళి, లక్ష్మీపతి, సైపుల్లా, షేక్షావలి, భాషా, రాము, పీరా, ధనుంజయ, శోభ, వన్నూర్, రేష్మా, నర్సింహులు, కుళ్లాయప్ప, నారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాప్తాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థినిపై ఉన్మాది దాడి

మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశం





అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 31 : అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఓ ఉన్మాది పదో తరగతి విద్యార్థినిపై జరిపిన భయానక దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని వెంటనే అనంతపురము జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ స్పెషలిస్ట్ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న విద్యార్థినితో పాటు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితురాలి ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఆమెకు అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే ఉన్నత వైద్యం కోసం మరొక ఆసుపత్రికి తరలించేందుకు తగిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత విద్యార్థిని తల్లిదండ్రులకు కలెక్టర్ ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు త్వరలోనే పట్టుకుని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రేమికురాలిపై రంపంతో ఉన్మాది దాడి...

ధర్మవరంలో నిందితుడి అరెస్ట్



రాప్తాడు (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్న ఘోర ఉదంతం కలకలం రేపింది. పాఠశాల ప్రాంగణంలోనే గోపిక అనే పదో తరగతి విద్యార్థినిపై హేమంత్ అనే యువకుడు రంపంతో దారుణంగా దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన బాలికను గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు వెంటనే ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగి తీవ్రంగా గాలించారు. ఈ క్రమంలో నిందితుడు హేమంత్ ధర్మవరం రైల్వే స్టేషన్‌లో దాక్కున్నట్లు గుర్తించిన పోలీసులు, అతడిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు హేమంత్ బాధితురాలికి దగ్గరి బంధువేనని తేలింది. గత కొంతకాలంగా ప్రేమిస్తున్నానంటూ గోపికను వేధిస్తున్న హేమంత్, ఆమె తన ప్రేమను నిరాకరించడంతో ఉన్మాదిగా మారాడు. ఈ క్రమంలోనే పగ పెంచుకుని, పక్కా పథకం ప్రకారం రంపంతో పాఠశాలలోకి ప్రవేశించి బాలికపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో రాప్తాడు పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు భయాందోళనలకు గురయ్యారు. ఉన్మాది హేమంత్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుని, బాధిత బాలికకు న్యాయం చేయాలని స్థానికులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ దారుణ ఘటనపై పూర్తిస్థాయి విచారణ వేగవంతం చేశారు.

ఎన్నికల ఉల్లంఘనులపై కఠిన చర్యలు

వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప హెచ్చరిక



ధర్మవరం (తెలుగు కలం) అక్టోబర్ 31 : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు పట్టణ ప్రజలందరూ పోలీసు శాఖకు పరిపూర్ణ సహకారం అందించాలని ధర్మవరం వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప కోరారు. నవంబర్ 1వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు సీఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరు తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును ఎలాంటి భయాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఓటు హక్కు లేని వ్యక్తులు అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, ప్రభావితం చేసేందుకు ప్రయత్నించడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు సృష్టించడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, పోలింగ్ సరళికి భంగం కలిగించినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రెడ్డప్ప స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని, ఎన్నికలు విజయవంతంగా ముగిసేందుకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గుంతకల్లులో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు

సమగ్రంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్





అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 31 : మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని అనంతపురం జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌ను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు మరియు పోలింగ్ బూత్‌లను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలు మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విధులు నిర్వర్తించే సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, భోజన సదుపాయాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన స్థలాల్లోనే రాత్రి బస చేసేలా ఏర్పాట్లు చేసి, అన్ని సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎన్నికల మెటీరియల్‌ను అత్యంత జాగ్రత్తగా తనిఖీ చేసి, సిబ్బంది సురక్షితంగా తమ కేంద్రాలకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైక్ సెట్లతో సహా అవసరమైన సాంకేతిక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 7:00 గంటలకే పోలింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లనూ సకాలంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఇదే సమయంలో ఉద్యోగులు మరియు సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ తీరును కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ పుణ్యవతితో పాటు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 31 : నవంబర్ 1వ తేదీన ఆదివారం జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శనివారం అనంతపురం నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రాలను అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీసీటీవీల ద్వారా డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 6 లొకేషన్లలో దాదాపు 6,000 మంది పోలింగ్ సిబ్బందికి రెండు విడతల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియ వేగంగా జరుగుతోందని, 4 గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియ ముగుస్తుందని పేర్కొన్నారు. తాడిపత్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించడంతో పాటు జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు కూడా వివిధ ప్రాంతాలలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పారదర్శకత, భద్రత కోసం ప్రతి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌తో పాటు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించినట్లు



వెల్లడించారు. ఇప్పటికే 80 శాతానికి పైగా పోలింగ్ సిబ్బంది, రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు విధుల్లోకి రిపోర్ట్ చేశారని, వారికి కావలసిన రవాణా మరియు యంత్ర సామగ్రిని సిద్ధం చేసినట్లు వివరించారు. ఎన్నికల రోజున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మద్యం షాపుల మూసివేత, విద్యాసంస్థలు మరియు కార్యాలయాలకు సెలవులు ప్రకటించడం వంటి ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. విధుల్లో పాల్గొనే సిబ్బంది ఐడెంటిఫైడ్ పోలింగ్ కేంద్రాల్లో లేదా మున్సిపల్ ఆఫీసులలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా వ్యాప్తంగా 1,800 మంది పోలీసులను గ్రిడ్ రూపంలో డిప్లాయ్ చేసినట్లు చెప్పారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగా బ్యాంక్, ఎల్ఐసి ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్స్‌గా నియమించామని వివరించారు. అనంతపురం, తాడిపత్రి, గుత్తి తదితర సున్నితమైన



ప్రాంతాల్లో 100 శాతం సీసీ కెమెరాలు, 10 నుండి 15 వరకు డ్రోన్‌ల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏ చిన్న ఘటన జరిగినా 3 నుండి 5 నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకునేలా స్ట్రైకింగ్ ఫోర్సులు, రిజర్వ్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. క్యూ మెయింటెనెన్స్ కోసం పోలీసులతో పాటు 1,600 మంది ప్రభుత్వ సిబ్బందిని కేటాయించామని, సందులు మరియు రద్దీ రోడ్లలో ప్రయాణించేందుకు వీలుగా 15-20 మంది పట్టే మినీ బస్సులను అందుబాటులో ఉంచామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు ముందుకు వచ్చి తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు మరియు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ సంపూర్ణం

ప్రశాంత పోలింగ్‌కు సిద్ధంగా ఉన్నాం కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం(తెలుగు కలం) అక్టోబర్ 31 : జిల్లాలో నేడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ పనులన్నీ పక్కాగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ. ఆనంద్ వెల్లడించారు. శనివారం తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ మరియు కౌంటింగ్ కేంద్రాలను అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్‌తో కలసి ఆయన క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌తో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ఈ ప్రక్రియ సజావుగా సాగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా గుత్తి మున్సిపాలిటీలో అతి తక్కువ పోలింగ్ స్టేషన్లు ఉండగా, అనంతపురం కార్పొరేషన్ పరిధిలో అత్యధిక సంఖ్యలో బూత్‌లు ఉన్నాయని తెలిపారు. సాయంత్రానికి ఎన్నికల మెటీరియల్స్ పంపిణీ పూర్తికానుందని, పోలింగ్ కేంద్రాలకు చేరుకునే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా వసతి, భోజన వసతులు, షామియానాలు తదితర ప్రాథమిక సౌకర్యాలన్నీ సిద్ధం చేశామని వివరించారు. శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా సుమారు 1,800 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రతా బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. దీనికి అదనంగా ఓటర్ల క్యూ లైన్లను పర్యవేక్షించేందుకు 1,600 మందికి పైగా సచివాలయ, ప్రభుత్వ సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. జోనల్, రూట్ ఆఫీసర్ల పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియను నిష్పాక్షికంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు సర్వం సిద్ధం



చేశామని స్పష్టం చేశారు. జిల్లాలోని ఓటర్లందరూ ఎలాంటి భయాలు, సంకోచాలు లేకుండా ఉదయం నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఈ పోలింగ్ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ ఎస్. శివరామకృష్ణ, డిఈ, రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్ఓ) విజయలక్ష్మి మరియు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘోరం

పదో తరగతి విద్యార్థినిపై ఉన్మాది రంపంతో అమానుష దాడి

రాప్తాడు (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసే దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రశాంతంగా సాగుతున్న పాఠశాల సమయంలో, తరగతి గదిలో పాఠాలు వింటున్న పదో తరగతి విద్యార్థినిపై ఓ గుర్తుతెలియని ఉన్మాది చెట్లు/చెక్కలు కోసే రంపం (వుడ్ కటింగ్ మెషిన్)తో అత్యంత దారుణంగా దాడికి తెగబడ్డాడు. ఉదయం పాఠశాల ప్రారంభమైన కొద్దిసేపటికే సదరు ఉన్మాది అకస్మాత్తుగా తరగతి గదిలోకి ప్రవేశించి, చేతిలో ఉన్న చెట్ల కొమ్మలు నరికే రంపంతో గోపిక లక్ష్మి అనే పదో తరగతి విద్యార్థినిపై విచక్షణారహితంగా విరుచుకుపడ్డాడు. ఈ భయానక దాడిలో విద్యార్థిని తల, ముఖం, గొంతు, వీపు భాగాల్లో తీవ్ర గాయాలై రక్తపు మడుగులో పడిపోయింది. ఉన్మాది ఘాతుకాన్ని అడ్డుకోవడానికి ధైర్యంగా ముందుకు వచ్చిన తోటి విద్యార్థినిపై కూడా అతను దాడి చేయడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. కళ్లముందే జరిగిన ఈ రాక్షస కత్యంతో పాఠశాల ప్రాంగణం హాహాకారాలతో నిండిపోయింది. తోటి విద్యార్థులు ప్రాణభయంతో భీతావహ వాతావరణంలో బయటకు పరుగులు తీశారు. వెంటనే అప్రమత్తమైన ఉపాధ్యాయులు, స్థానికులు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితురాలితో పాటు, గాయపడిన మరో



బాలికను హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. దాడి చేసి పరారైన నిందితుడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ దారుణానికి వెనుక ఉన్న కారణాలు, నిందితుడి పూర్వాపరాలు ఇంకా తెలియాల్సి ఉంది. బడికి పంపిన పిల్లలపై పాఠశాల ప్రాంగణంలోనే ఇలాంటి ఘాతుకం జరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతూ స్కూల్ వద్దకు చేరుకున్నారు. ఈ ఘోర ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై అధికారులతో ఆరా తీశారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఈ ఘటనపై





ఆవేదన వ్యక్తం చేస్తూ, క్లాస్‌రూమ్‌లో విద్యార్థినిపై దాడి చేసిన ఉన్మాదులపై ఉక్కుపాదం మోపుతామని, ఆడపిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

విద్యార్థినులపై రంపంతో దాడి స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులపై జరిగిన అమానుష దాడి ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. పాఠశాల తరగతి గదిలోనే విద్యార్థినులపై రంపంతో దాడికి పాల్పడటం అత్యంత దారుణమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించి, వారు త్వరగా కోలుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు గోపిక, లక్ష్మిలను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా సందర్శించి పరామర్శించారు. ఇరువురి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో సమీక్షించి, వారికి అందుతున్న అత్యవసర చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చికిత్సలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ ఉంచాలని వైద్యాధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థిని గోపిక ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆమెకు అత్యాధునిక వైద్య సేవలు



అందించేందుకు మంత్రి తక్షణ చర్యలు చేపట్టారు. అనంతపురం నుంచి బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి ఆమెను సురక్షితంగా, వేగంగా తరలించేందుకు వీలుగా ప్రత్యేక గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనితో పాటు బెంగళూరు మణిపాల్ ఆస్పత్రి యాజమాన్యంతో స్వయంగా మాట్లాడి, గోపికకు అవసరమైన అత్యుత్తమ వైద్య చికిత్స అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేయించారు. బాధిత విద్యార్థినుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం వారికి అన్ని విధాలా కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యార్థినులకు ప్రాణాపాయం తప్పులా మెరుగైన చికిత్స



అందించడంతో పాటు, కుటుంబాలకు అవసరమైన పూర్తి సహకారాన్ని బాధ్యతాయుతంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినులపై ఇలాంటి దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై చట్టప్రకారం అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పోలీసు శాఖను ఆదేశించారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తూ వారు పూర్తి ఆరోగ్యంతో కోలుకునే వరకు ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని ఆయన స్పష్టం చేశారు .

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్, ఎస్పీ ఆదేశం

నూజివీడు(తెలుగు కలం) అక్టోబర్ 31 :ప్రతినిధి : నూజివీడు పట్టణ పరిధిలోని శ్రీ సారధి ఇంజనీరింగ్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ హాల్ మరియు స్ట్రాంగ్ రూమ్‌లను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సంయుక్తంగా శనివారం పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసేలా అధికారులు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బందితో పాటు, పరిశీలనకు వచ్చే వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు మరియు కౌంటింగ్ ఏజెంట్ల కోసం కల్పిస్తున్న కనీస వసతులు, సౌకర్యాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన అధికారిక ఎలక్షన్ పాసులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రం పరిధిలోకి అనుమతించాలని, ఎవరికీ



ఎలాంటి మినహాయింపులు ఇవ్వకూడదని తేల్చిచెప్పారు. కౌంటింగ్ హాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా లేదా ఏర్పాట్లలో లోపాలు తలెత్తితే సహించేది లేదని అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. పరిశీలన ప్రక్రియలో కొన్ని లోపాలను గమనించిన కలెక్టర్, ఒక దశలో సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణమే ఆ లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి గందరగోళం లేకుండా సాగడం కోసం సిబ్బందికి ఇప్పటికే ముందస్తుగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం పోలింగ్ బాక్సులను అత్యంత భద్రంగా ఉంచే స్ట్రాంగ్ రూమ్ వద్ద, అలాగే కౌంటింగ్ జరిగే హాల్ పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలని ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రం వెలుపల, పట్టణ పరిధిలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా అదనపు పోలీసు బలగాలను మోహరిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా సరే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, స్థానిక నియోజకవర్గ ఎన్నికల అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థినిపై దుండగుడి దాడిని తీవ్రంగా ఖండించిన ఏఐఎస్ఎఫ్

నిందితుడిని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్

గుంతకల్లు (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : గుంతకల్ పట్టణంలోని స్థానిక బి.టి.పక్కిరప్ప భవనంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గోపిక లక్ష్మి అనే విద్యార్థినిపై జరిగిన విచక్షణారహిత దాడిని ఏఐఎస్ఎఫ్ తరఫున ఆయన తీవ్రంగా ఖండించారు. ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిపై పదునైన యంత్రంతో గొంతు కోసి ఈ దాడికి పాల్పడటం సమాజాన్ని కలచివేస్తోందని, సభ్య సమాజం తలదించుకునేలా ఉందని వెంకట్ నాయక్ అన్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి భరోసా కల్పించాల్సిన పాఠశాల ప్రాంగణంలోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం రాష్ట్రంలో విద్యార్థుల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రంగా



గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితులు రావడం ఆందోళనకరమని అన్నారు. కేవలం విద్యా సంస్మరణలు, అభివృద్ధి ప్రకటనలు చేయడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత కాదని, పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థి సురక్షితంగా ఉండేలా చూడటం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన జీవో నెంబర్ (1) ఎక్కడ అమలువుతోందని ప్రశ్నించిన ఆయన... పాఠశాలలు, కళాశాలల్లోకి విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులను అనుమతించరాదని జారీ చేసిన ఉత్తర్వులు కేవలం నీటిమూటలేనా అని నిలదీశారు. విద్యార్థినిపై దాడి జరిగిన తర్వాత స్పందించి, కొద్దిరోజులు హడావుడి చేసి సమస్యను మరిచిపోవడం ప్రభుత్వానికి తగదని అన్నారు. విద్యార్థినిపై దాడికి పాల్పడిన నిందితుడిని ఎన్కౌంటర్ చేసి, కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు స్వేతన్, షాహీర్, మహేష్, రాజశేఖర్, చరణ్, దేవిడ్, రోహిత్, లోకేష్, శ్రీకాంత్, చిన్న మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గూగూడు గ్రామంలో జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

నార్పల (తెలుగు కలం) అక్టోబర్ 31 : నార్పల మండలం గూగూడు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం అత్యంత ఉత్సాహంగా సాగింది. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగనమల నియోజకవర్గం నార్పల మండల జడ్పీటీసీ అభ్యర్థి బి. శివానందరెడ్డి మరియు గూగూడు ఎంపీటీసీ అభ్యర్థి సుజాత గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను నేరుగా కలుసుకుని, గతంలో జగనన్న ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. నార్పల మండలంలోని అన్ని గ్రామాల్లోనూ పార్టీ అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫ్యాన్ గుర్తుకే మన ఓటు అని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దలు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



నేడే స్పటిక లింగ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం



యాడికి (తెలుగు కలం) అక్టోబర్ 31 : యాడికి మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీ హైస్కూల్ గ్రౌండ్ సమీపంలోని నాగులకట్ట వీధిలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో నేడు స్పటిక లింగం ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు విస్తృతఏర్పాట్లు చేశారు. ఈ పవిత్ర కార్యక్రమానికి శ్రీశ్రీ విద్యా ప్రసన్న తీర్థ స్వామీజీ విచ్చేసి భక్తులకు దివ్య ఆశీస్సులు అందించను న్నారు. భక్తులు కుటుంబ సమేతంగా మహోత్సవాల కు హాజరై స్వామివారిని దర్శించుకొని, స్వామీజీ ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.ఈ పవిత్ర మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కావాలని కోరారు. ఆలయ నిర్మాణానికి నగదు, ధనధాన్యాలు, ఇతర వస్తు రూపంలో తమకు తోచిన విధంగా విరాళాలు అందించి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



యాడికి (తెలుగు కలం) అక్టోబర్ 31 : యాడికి మండల పరిధిలోని రామన్న గుడిసెలు గ్రామంలో నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జెడ్పీటీసీ అభ్యర్థి మాదాల రామకృష్ణ పరమహంసతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో యాడికి 6వ ఎంపీటీసీ అభ్యర్థి భర్త దస్తగిరి, రామాంజనేయులు రెడ్డి, పేరం చలపతి రెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, బూషి సత్య, రంగయ్య, చిన్న, సుద్దాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి రజియా ప్రచారం



యాడికి (తెలుగు కలం) అక్టోబర్ 31 :యాడికి మండలం కేంద్రంలో గత మూడు రోజులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ-5 అభ్యర్థి ఫఠాన్ రజియా ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది.. ఈ సందర్భంగా శనివారం ఆమె ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. స్థానిక ప్రజలతో మమేక మవుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమం లో ఫఠాన్ ఫరూక్ , శివప్రసాద్, తదితర నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

యాడికి లో కొనసాగుతున్న టీడీపీ ప్రచార జోరు



యాడికి (తెలుగు కలం) అక్టోబర్ 31 :యాడికి మండలంలో కొనసాగుతున్న టీడీపీ ప్రచార జోరు శనివారం టీడీపీ నాయకులు ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో ఎంపీటీసీ , జెడ్పీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టీడీపీ నాయకులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, ఎంపీపీ అభ్యర్థి రవి కుమార్ రెడ్డి, స్టోర్ డీలర్ చందగాని ఆదినారాయణ, లక్ష్మణ్, టీడీపీ నాయకులు హాజీపీరా, మహమ్మద్ రఫీక్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ



యాడికి (తెలుగు కలం) అక్టోబర్ 31 :జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ ఆదేశాల మేరకు తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చుక్కలూరు ఎస్సీ బాలుర హాస్టల్, జూటూరు కేజీబీవీ, నగురూరు ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు దోమతెరలు ఉపయోగించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నవడుగూరులో హోరెత్తిన కూటమి స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం



పెద్దవడుగూరు (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : పెద్దవడుగూరు మండలం చిన్నవడుగూరు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. గ్రామంలో శనివారం సాయంత్రం జెడ్పీటీసీ, దిమ్మగుడి ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఏకమై గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మండల నాయకుడు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి నేతృత్వంలో సాగిన ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని, కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ గ్రామాల సర్వాంగీణ అభివృద్ధి, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆదరించి గెలిపిస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు అత్యంత ఉత్సాహంగా పాల్గొంటూ ఓటర్లను సమీకరించారు. కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, జేసీ అభిమానులు, అనుచరులతో పాటు స్థానిక ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

గుమ్మేపల్లిలో జోరందుకున్న సైకిల్ ప్రచారం అభ్యర్థులకు మద్దతు కోరిన నాయకులు





శింగనమల (తెలుగు కలం) అక్టోబర్ 31 :ప్రతినిధి : శింగనమల మండలం కల్లుమడి ఎంపీటీసీ పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం హోరెత్తింది. కల్లుమడి ఎంపీటీసీ అభ్యర్థి ఎం. కృష్ణకు, జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి పెద్దిరాజుకు మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లి, ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లారు. ప్రచారం పొడవునా ప్రజల స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసే అభ్యర్థులకు అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీటీసీ అభ్యర్థి ఎం. కృష్ణను, అలాగే జనసేన జడ్పీటీసీ అభ్యర్థి పెద్దిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొనడంతో గుమ్మేపల్లిలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రామంలో సైకిల్ ప్రచారం జోరందుకోవడంతో కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నిండింది.

బనగానపల్లెలో దారుణం.. భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త!



బనగానపల్లె (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో ఘోర ప్రమాదకర సంఘటన చోటుచేసుకుంది. అనుమానం పెనుభూతమై ఓ భర్త కట్టుకున్న భార్యను గొడ్డలితో దారుణంగా నరికి చంపిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బనగానపల్లె పట్టణంలోని అవుకుమెట్ట ప్రాంత సమీపంలో అల్లాహ్ బకాష్, షేక్ జారినా బేగం దంపతులు నివాసముంటున్నారు. గత కొంతకాలంగా భార్య నడతపై తీవ్ర అనుమానం పెంచుకున్న అల్లాహ్ బకాష్, ఆమెతో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో శనివారం ఇద్దరి మధ్య వివాదం ముదిరి తీవ్ర ఘర్షణకు దారితీసింది. కోపోద్రిక్తుడైన అల్లాహ్ బకాష్ ఇంట్లో ఉన్న గొడ్డలితో భార్య జారినా బేగంపై తీవ్రంగా దాడి చేసి, నరికి చంపాడు. రక్తమడుగులో పడివున్న ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. హత్య అనంతరం నిందితుడు అల్లాహ్ బకాష్ నేరుగా బనగానపల్లె పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపడుతున్నారు.

పుత్తూరులో ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన పరిశీలకులు ఎమ్. వరప్రసాద్ ఐఏఎస్



పుత్తూరు (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : పుత్తూరు నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పరిశీలకులు ఎమ్. వరప్రసాద్ ఐఏఎస్ శనివారం పుత్తూరులోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రం మరియు స్ట్రాంగ్ రూమ్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఎన్నికల ప్రక్రియ నిబంధనల ప్రకారం ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా జరిగేలా చేపట్టిన పకడ్బందీ ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు కేంద్రంలో కల్పించిన వసతులు, స్ట్రాంగ్ రూమ్ వద్ద అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నల్ల గార్డెన్స్ ప్రాంతంలో విద్యుత్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షించిన ఎంపీ హరీష్ బాలయోగి



అమలాపురం (తెలుగు కలం) అక్టోబర్ 31 : ప్రతినిధి : అమలాపురం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నల్ల గార్డెన్స్ ఏరియాలో ఎలక్ట్రికల్ సిఎండితో కలిసి ఎంపీ హరీష్ బాలయోగి క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించారు. అర్నాద్ తుఫాను ప్రభావంతో కోనసీమ ప్రజలు తీవ్రమైన నష్టాన్ని చవిచూశారని, ఈ తుఫాను ధాటికి పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. నష్టపోయిన ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన ఎంపీ, స్వయంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించి విద్యుత్ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. అమలాపురం పార్లమెంట్ పరిధిలోని ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

ఆదివారం 01 - 11 - 2026

కోస్తాంధ్రకు మరో వాయు'గండం' జిల్లాల్లో ఎల్లో అలర్ట్

దక్షిణ అండమాన్ సముద్రానికి ఆనుకొని ఉన్న నికోబార్ దీవులపై అల్పపీడనం కేంద్రీకృతమైంది. నేడు ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర ప్రాంతంలో వాయుగుండంగా బలపడే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.దక్షిణ అండమాన్ సముద్రానికి ఆనుకొని ఉన్న నికోబార్ దీవులపై కేంద్రీకృతమైన అల్పపీడనం శనివారం (నేడు) ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర ప్రాంతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వచ్చే రెండు రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.శనివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, మార్కాపురం, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో



చెదురుమదురు వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరో 12 గంటల్లో వాయుగుండం: ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ ప్రాంతాలపై సుస్పష్ట అల్పపీడనం ఏర్పడింది. మరో 12 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా కదిలి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. మరింత బలపడి ఎల్లుండి సాయంత్రానికి రాష్ట్ర తీరం సమీపంలోకి చేరే అవకాశముందని పేర్కొంది. రేపు సాయంత్రం నుంచి మూడు రోజుల పాటు వర్ష సూచనలు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి. మరికొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.ఎల్లో అలర్ట్ జారీ: మరో 3 గంటల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురవనున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన గాలులకు అవకాశముందని పేర్కొంది. గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ఎల్లో అలర్ట్ జారీ చేసింది.అదేవిధంగా శుక్రవారం సాయంత్రం 6 గంటల నాటికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నగరంలో 91.5 మి.మీ., పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 81.2, అనకాపల్లి జిల్లా చోడవరంలో 80.2, కాకినాడ జిల్లా వేలంగిలో 76.9, కృష్ణా జిల్లా మచిలీపట్నంలో 76.7, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురులో 54.2, అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో 52.5మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైందని పేర్కొంది.

ఏపీలో సర్ గడువు పొడిగింపు సవరించిన షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

రాష్ట్రంలో గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. నవంబర్ 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు తీసుకోనున్నట్లు వివరించారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరోసారి పొడిగించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మరో ఐదు రాష్ట్రాల్లో సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. నవంబరు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. నవంబరు 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్?పై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలో సర్ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. సర్ ప్రక్రియకు జూలై ఒకటి అర్హత తేదీగా పరిగణిస్తూ, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా జూలై 31న ప్రకటించామన్నారు. అక్టోబర్ 22 వరకు క్లెయిమ్?లు, అభ్యంతరాలను స్వీకరించి 30న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని తొలుత నిర్ణయించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వులతో నవంబర్ 20 వరకు క్లెయిమ్‌లను, అభ్యంతరాలు తీసుకోనున్నట్లు వివరించారు. నవంబర్ 30న సర్ పూర్తయ్యాక ఓటర్ల జాబితాలను వెల్లడిస్తామని వివేక్ యాదవ్ తెలిపారు.6 రాష్ట్రాల్లో సవరణ: దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో పారదర్శకత పెంచడం, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులు, డూప్లికేట్ ఓట్లను గుర్తించడం లక్ష్యంగా ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ చేపట్టింది. ఇప్పటికే బిహార్, బంగాల్, తమిళనాడు, కేరళ, ఉత్తర్?ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగిసింది ప్రస్తుతం మూడో దశలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దిల్లీ, హరియాణా, మహారాష్ట్ర, నాగాలాండ్‌లలో ఈ ఏడాది మే 14న సర్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ దశ పూర్తయితే జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, లద్దాఖ్ మినహా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ పూర్తైనట్లు అవుతుంది.ఆయా రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల అభ్యర్థనల మేరకు గడువు పొడిగించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హరియాణా, మహారాష్ట్ర, నాగాలాండ్‌లలో నవంబరు 30న తుది జాబితా ప్రచురించనున్నారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్?పై



కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దిల్లీలో మాత్రం డిసెంబరు 12 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించారు. ఓటర్ల తుది జాబితాను డిసెంబరు 22న విడుదల చేయనున్నారు. ఈ దశ పూర్తయితే జమ్ముకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, లద్దాఖ్ మినహా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తవుతుంది.

ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్ ఫిబ్రవరి 24 నుంచే వార్షిక పరీక్షలు

తెలంగాణలో ఫిబ్రవరి 24 నుంచే ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించినట్లు సమాచారం. వీటికి సంబంధించిన షెడ్యూల్ దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది.తెలంగాణలో 2027 ఫిబ్రవరి 24 నుంచి ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభించాలని ఇంటర్ బోర్డు యోచిస్తోంది. ఈ మేరకు సబ్జెక్టుల వారీగా సమగ్ర పరీక్షా షెడ్యూల్‌ను రూపొందించే ప్రక్రియను అధికారులు దాదాపు కొలిక్కి తెచ్చారు. ఈ సంవత్సరం నుంచి ఇంటర్ ఫస్టియర్ సైన్స్ గ్రూప్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఒకవేళ ఫిబ్రవరి 24న పరీక్షలు ప్రారంభించడం సాధ్యం కాకపోతే, మార్చి 3వ తేదీ నుంచి మొదలుపెట్టాలని ప్రత్యామ్నాయ షెడ్యూల్‌ను కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ పరీక్షలకు సంబంధించి ప్రాక్టికల్స్ మాత్రం ఫిబ్రవరి 1 నుంచే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ప్రవేశ పరీక్షల సన్నద్ధతకు ఇబ్బంది కలగకుండా

మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫిబ్రవరి 24 నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో పరీక్షా విధానాలు భిన్నంగా ఉన్నందున, ఒకే రోజున పరీక్షలు మొదలుపెట్టినా ఎలాంటి ఇబ్బందులూ ఉండబోవని అధికారులు భావిస్తున్నారు. ఇక ఎల్‌నినో ప్రభావంతో రాబోయే వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, అలాగే విద్యుత్ కొరత కూడా



గణనీయంగా పెరగొచ్చని ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులపై ప్రభావం పడకుండా చూసేందుకు ఇంటర్ బోర్డు అధికారులు సన్నాహాలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.అలాగే ఇంటర్ ఎగ్జామ్స్ పూర్తయిన తర్వాతే పదో తరగతి తుది పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఒకవేళ ఇంటర్ పరీక్షలు ఆలస్యమైతే, విద్యార్థులకు జేఈఈ మెయిన్, ఎంసెట్, నీట్ వంటి ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావడానికి తగినంత సమయం ఉండదు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఫిబ్రవరి 24నే ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభించే దిశగా అధికారులు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

ఎగ్జామ్ ఫీజు చెల్లించేందుకు గడువు వివరాలివే

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల రుసుము చెల్లింపునకు సంబంధించి ఇటీవలే బోర్డు అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ మేరకు విద్యార్థులు అక్టోబర్ 26 నుంచి నవంబర్ 9 వరకు ఎలాంటి ఆలస్య రుసుము (పెనాల్టీ) లేకుండా ఎగ్జామ్ ఫీజు చెల్లించొచ్చు. ఒకవేళ నిర్దిష్ట గడువులోపు చెల్లించలేకపోతే, డిసెంబర్ 14 వరకు లేట్ ఫీజు ద్వారా రుసుము చెల్లించేందుకు బోర్డు అవకాశం కల్పించింది.

ఆలస్య రుసుము వివరాలు

నవంబర్ 11 నుంచి 20 మధ్యలో పరీక్ష రుసుముతోపాటు చెల్లిస్తే రూ.100 లేట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. నవంబర్ 22 నుంచి 29 వరకు రూ.500 ఆలస్య రుసుము చెల్లించాలి. డిసెంబర్ 1 నుంచి 7 మధ్యలో రూ.1,000 లేట్ ఫీజు కట్టాల్సి ఉంటుంది. ఇక డిసెంబర్ 9 నుంచి 14 వరకైతే ఎగ్జామ్ ఫీజుతోపాటు రూ.2,000 లేట్ ఫీజు చెల్లించాలని బోర్డు పేర్కొంది.

కోర్సుల వారీగా పరీక్షా రుసుము వివరాలు

కోర్సు / సంవత్సరం	విభాగం	మొత్తం రుసుము
ఫస్టియర్	జనరల్ (రెగ్యులర్)	రూ.540
ఫస్టియర్	వొకేషనల్ (రెగ్యులర్)	రూ.890
సెకండియర్	జనరల్ (ఆర్ట్స్)	రూ.540
సెకండియర్	జనరల్ (సైన్స్)	రూ.890
సెకండియర్	వొకేషనల్	రూ.890

మంత్రి శ్రీధర్‌బాబు డిజిటల్ రూపం 'ఏఐ మినిస్టర్'ను ఆవిష్కరించిన స్టార్టప్ సంస్థ

మంత్రి శ్రీధర్‌బాబు డిజిటల్ క్లోన్‌ను టెన్సర్ గో స్టార్టప్ సంస్థ ఆవిష్కరించింది. దీనికి 'ఏఐ మినిస్టర్' అనే నామకరణ చేసింది. ఇది ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలకు సమాధానమిస్తుంది.సాంకేతికత రోజురోజుకూ అభివృద్ధి చెందడంతో ఏఐ వినియోగం కూడా భారీగా పెరుగుతోంది. దీంతో ఫొటోలు, వీడియోలను ఎడిట్ చేసేందుకు, కంటెంట్ క్రియేట్ చేసేందుకు అనేక రకాలుగా ఏఐను వినియోగిస్తున్నాం. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ విధివిధానాలపై సందేహాలు తీర్చేందుకు 'ఏఐ మినిస్టర్'ను ఆవిష్కరించనుంది ఓ స్టార్టప్ సంస్థ.

ఏఐ మినిస్టర్

ఒకే రోజులో పెద్ద సంఖ్యలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం, వారి హావభావాలను అర్థం చేసుకొని తగిన విధంగా సమాధానమివ్వడం ఏ ప్రజా ప్రతినిధికైనా చాలా కష్టమైన పని. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత అటువంటి పనిని చాలా సులభతరం చేస్తుందని హైదరాబాద్‌కు చెందిన 'టెన్సర్ గో' అనే కొత్త స్టార్టప్ కంపెనీ చెబుతోంది. ఈ పనికి 'ఏఐ మినిస్టర్' అని పేరు పెట్టింది. ఏఐ సాంకేతికత సహాయంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిజిటల్ క్లోన్ రూపాన్ని సృష్టించింది. ఈ డిజిటల్ రూపం ప్రజలతో మాట్లాడగలదు. ప్రభుత్వ పథకాలు, విధానాలపై వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానమిస్తుంది. ప్రశ్న అడిగిన వారి భావోద్వేగాలకు అనుగుణంగా స్పందిస్తుంది.

రియల్ టైమ్‌లో సమాధానం

ఇది తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాధ్యమాలలో ఏ భాషలోనైనా ప్రశ్నలకు రియల్ టైమ్‌లో సమాధానమిస్తుంది. సమాచారాన్ని గుర్తుంచుకోవడం, విశ్వసనీయమైన సమాచారం ఆధారంగా స్పందించడం వంటి ప్రత్యేకతలు ఇందులో ఉన్నాయి. ఆడియో, విజువల్ సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా సంభాషణలోని సూక్ష్మాంశాలను, సంకేతాలను అర్థం చేసుకొనేలా దీనిని రూపొందించారు. సుమారు 3,300 మంది సాంకేతిక నిపుణుల సమక్షంలో మంత్రి శ్రీధర్ బాబు, ఇటీవల ఈ అధునాతన సాంకేతికతను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం ఏఐకి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 7, 8, 9 తేదీలలో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'లో ఈ మోడల్‌ను ప్రదర్శించనున్నారు.

ఏఐ పనిచేసే విధానం

ప్రస్తుతం దీనికి వివిధ ప్రభుత్వ విధానాలు, పారిశ్రామిక రంగానికి సంబంధించిన సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాధాన్యతలపై శిక్షణ ఇచ్చారు. మొదటి దశలో ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు, పారిశ్రామిక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు పౌరుల నుంచి ప్రశ్నలు, అభిప్రాయాలు సేకరించి వాటిని రోజువారీ నివేదికల రూపంలో మంత్రికి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీని ద్వారా ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో గుర్తించడం సాధ్యమవుతుంది. తద్వారా, క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడానికి విధాన రూపకర్తలకు ఇది ఉపయోగపడుతుంది. రెండో దశలో ఏఐ మంత్రితో మాట్లాడటం ద్వారా ఫిర్యాదులు సమర్పించడం, వాటి స్థితిని తెలుసుకోవడం, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం వంటి సౌకర్యాలను



ప్రవేశపెట్టనున్నారు.

బలమైన సహాయకుడిగా ఉపయోగం

ఏఐ మినిస్టర్ మోడల్ డిజిటల్ పాలనను మరో స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడుతుందని రాష్ట్ర ఐటీ శాఖ సలహాదారు సాయి కృష్ణ అన్నారు. "ఈ మోడల్‌కు సంభాషణ సందర్భాన్ని అర్థం చేసుకోవడమే కాకుండా కాంటాక్ట్‌లెస్ సెన్సార్ల నుంచి పొందిన సమాచారంతో ప్రశ్న అడిగిన వ్యక్తుల హృదయ స్పందన రేటు, రక్తపోటు, శ్వాస రేటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయి వంటి శారీరక సూచికలను అంచనా వేయగల సాంకేతిక సామర్థ్యాలు ఉన్నాయి. అయితే ఏఐ మినిస్టర్ అనే సాంకేతిక మానవ మేధస్సునకు, నాయకత్వానికి ప్రత్యామ్నాయం కాదు. ప్రభుత్వ పాలన విధానాల్లో, పథకాల అమలులో, ప్రజా సమస్యలను స్వీకరించి విశ్లేషించడంలో దీనిని ఒక బలమైన సహాయకుడిగా ఉపయోగించవచ్చు" అని సాయి కృష్ణ తెలిపారు.

పుంగనూరు అరాచకాల కేసు వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

పుంగనూరు అరాచకాల కేసుల్లో వైఎస్సార్సీపీ ఎంపీ

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా అన్నమయ్య జిల్లా పుంగనూరులో అరాచకాలకు తెగబడిన కేసుల్లో నిందితుడు, వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించే విషయంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని పోలీసులు, ఫిర్యాదుదారులను ఆదేశిస్తూ విచారణను డిసెంబరు 28కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు.నామినేషన్లు వేసేందుకు వెళుతున్న టీడీపీ శ్రేణులపై దాడులకు తెగబడటం, ఆ పార్టీకి కార్యకర్తలపైకి వాహనాన్ని ప్రైవేటు బౌన్సర్‌తో నడిపించడం, హత్యాయత్నానికి ప్రయత్నించడం తదితర నేర ఘటనలపై అందిన ఫిర్యాదు ఆధారంగా ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన అనుచరులపై ఈ నెల 16న పుంగనూరు పట్టణ పోలీసులు 4 కేసులు నమోదు చేశారు. తనపై నమోదు చేసిన 4 కేసులను కొట్టేయాలని వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది ఒ.మనోహర్‌రెడ్డి



వాదనలు వినిపించారు. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఈ ఘటనల్లో 30 మంది గాయపడ్డారని వాదన: పోలీసుల తరఫున పీపీ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. మిథున్‌రెడ్డికి సంబంధించిన ప్రైవేటు బౌన్సర్ ప్రజలపైకి కారును ఉద్దేశపూర్వకంగా నడిపి హత్య చేయడానికి యత్నించారన్నారు. వాహనాల్లో కర్రలు, రాడ్లు తీసుకొచ్చి దాడులకు తెగబడ్డారని తెలిపారు. పుంగనూరు తన అడ్డా అన్నట్లు పిటిషనర్ వ్యవహరించారని వాదనలు వినిపించారు. నామినేషన్ కేంద్రం వద్ద శాంతిభద్రతల సమస్యను సృష్టించారని తెలిపారు. ఈ ఘటనల్లో 30 మంది గాయపడ్డారని అన్నారు.అరెస్టు నుంచి రక్షణ పొందేందుకు: ఫిర్యాదుదారులు మధుసూదన్ రాయల్, జంపల మోహననాయుడి తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపించారు. నామినేషన్ కేంద్రానికి వెళ్లడానికి పిటిషనర్ అభ్యర్థి కాదని, పోటీలో ఉన్న వ్యక్తిని బలపరిచే వ్యక్తి కూడా కాదన్నారు. అలాంటప్పుడు ఆయన నామినేషన్ కేంద్రానికి ప్రైవేటు వ్యక్తులు, భారీ కాన్వాయ్‌తో వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అరెస్టుపై ఆందోళన ఉంటే వేరే మార్గాన్ని అనుసరించాలి తప్ప, క్వాష్ పిటిషన్లలో మధ్యంతర ఉత్తర్వులు పొందడానికి వీల్లేదన్నారు. అరెస్టు నుంచి రక్షణ పొందేందుకు పిటిషనర్ అనర్హుడని వారు వాదించారు.

మా అమ్మాయి వివాహం యలహంక ఇంట్లో జరగడం లేదు.. వేదిక మార్పుపై షర్మిల కీలక ప్రకటన



ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన కుమార్తె అంజిలి రెడ్డి వివాహ వేదికను మారుస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. బెంగళూరులోని యలహంక నివాసంలో జరగాల్సిన పెళ్లి వేడుకను, వేరొక ప్రదేశంలో నిర్వహించనున్నట్లు ఆమె శనివారం సోషల్ మీడియా వేదికగా తెలిపారు. వివాదాలకు తావివ్వకుండా, ప్రశాంతంగా వివాహం జరిపించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా షర్మిల తన ఆవేదనను పంచుకున్నారు. "నాది కాని దానికోసం ఆశపడే నీచత్వం నాది కాదు. జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక, అప్పటి వరకు ఉమ్మడి ఆస్తిగా ఉన్న యలహంక ప్రాపర్టీ.. ఆస్తుల పంపకాల్లో భాగంగా, పూర్తిగా 100 శాతం నాకు, నా పిల్లల భాగానికి వచ్చింది. ఇది దేవుడి సాక్షిగా నిజం" అని స్పష్టం చేశారు."నా బిడ్డల హక్కు కాబట్టి, నాన్న వైఎస్ఆర్ తిరిగిన ఇల్లు కనుక, నా కుమార్తె అంజిలి కోరినట్లుగా తన వివాహం అక్కడ చేయాలనుకున్నాం. మన తెలుగింట ఏ గుమ్మాన్ని అడిగినా చెప్తుంది.. సొంత ఇంట్లో బిడ్డ పెళ్లి చేయడం ప్రతి తల్లిదండ్రులకు అదృష్టమని. కానీ, తాను పెరిగిన ఇల్లే పెళ్లి వేదిక కావాలన్న నా బిడ్డ ఆకాంక్షను నెరవేర్చలేక పోయామని చాలా బాధపడుతున్నాం" అని ఆవేదన వ్యక్తం చేశారు."వివాహ వేదిక విషయంలో జరుగుతున్న పరిణామాలను చూసి, నా బిడ్డ గురించి బాధపడిన ప్రతి ఒక్కరికీ నా వందనం. నా కుమార్తె అంజిలి పెళ్లి.. పెద్దలు కుదిర్చిన సంబంధం. వివాద రహితంగా, ఎలాంటి గొడవలు లేకుండా, వివాహం జరిపించాల్సిన బాధ్యత మా మీద ఉంది. అందుకే వైఎస్ అంజిలి రెడ్డి - సోమల రఘురామ్ రెడ్డిల పరిణయ వేడుకను యలహంక ఇంట్లో కాకుండా, వేరే ప్రదేశంలో బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో నిర్వహించాలని నిశ్చయించుకున్నాం. కాబోయే నవదంపతులకు తెలుగు ప్రజల ఆశీస్సులు, దీవెనలు ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నాం" అని షర్మిల రాసుకొచ్చారు. కొంతకాలంగా యలహంక నివాసం విషయంలో సోదరుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, షర్మిలకు మధ్య విభేదాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆస్తుల పంపకాల్లో భాగంగా ఆ ఇల్లు పూర్తిగా తనకే చెందిందని గతంలో జగన్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే, "నాది కాని దానికోసం ఆశపడే నీచత్వం నాది కాదు" అంటూ షర్మిల చేసిన పరోక్ష వ్యాఖ్యలు కలకలం రేపాయి. ఇప్పుడు పెళ్లి వేదిక మార్పుతో కుటుంబంలోని విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి.

ఏపీకి రేపు కేంద్ర బృందం.. తుపాను నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన



అర్నబ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన నష్టాన్ని అంచనా వేసేందుకు, అదే సమయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నెలకొన్న కరవు పరిస్థితులను పరిశీలించేందుకు రెండు వేర్వేరు కేంద్ర బృందాలు రాష్ట్రానికి రానున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం వెల్లడించారు.కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం శని, ఆదివారాల్లో (అక్టోబర్ 31, నవంబర్ 1) తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తుంది. రియల్-టైమ్ గవర్నెన్స్ సెంటర్‌లో తుపాను సమయంలో తీసుకున్న చర్యలు, నష్టంపై అధికారులు కేంద్ర బృందానికి వివరించనున్నారు. అనంతరం ఈ బృందం రెండుగా విడిపోయి క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంది. ఒక బృందం కోనసీమ, కాకినాడ జిల్లాల్లో, రెండో బృందం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నష్టాన్ని పరిశీలిస్తుంది. ఈ బృందం సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం కానుంది.ఇదిలా ఉండగా, 2026 ఖరీఫ్ సీజన్‌లో నెలకొన్న కరవు పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ చిన్మయ్ గోట్మారే నేతృత్వంలోని మరో బృందం నవంబర్ 2, 3 తేదీల్లో రాష్ట్రంలో పర్యటిస్తుంది. పది మంది సభ్యులున్న ఈ బృందం రెండుగా విడిపోయి శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించి రైతులు, అధికారులతో మాట్లాడనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 283 మండలాలను తీవ్ర కరవు, 105 మండలాలను మధ్యస్థ కరవు ప్రాంతాలుగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ బృందం నవంబర్ 4న ముఖ్యమంత్రితో భేటీ కానుంది.తుపాను నష్టం అంచనా బృందం సభ్యులు: చిత్తరంజన్ దాస్ (జాయింట్ సెక్రటరీ, హోంశాఖ), ప్రశాంత్ ఆర్మోరికర్ (వ్యవసాయ శాఖ), రేఖారాణి కొల్లు (జలశక్తి మంత్రిత్వ శాఖ), హిమాలయ గర్గ్ (ఆర్థిక శాఖ), రాకేశ్ కుమార్ సింగ్ (రోడ్డు రవాణా), అలోక్ జవహర్ (గ్రామీణాభివృద్ధి), ప్రణయ్ గర్గ్ (విద్యుత్ శాఖ), డా. ఎస్.వి.ఎస్.పి. శర్మ (ఇస్రో).కరవు అధ్యయన బృందం సభ్యులు: చిన్మయ్ గోట్మారే (జాయింట్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ), ప్రభా కాంతి (వీసీజఖీజ), వినోద్ సమంత్ (గ్రామీణాభివృద్ధి), పంకజ్ పహాడియా (ఆర్థిక శాఖ), ఎన్.వి. సతీష్ శీమకుర్తి (డైరెక్టరేట్ ఆఫ్ మానిటరింగ్), డా. కె. పొన్నుసామి (నూనె గింజల అభివృద్ధి), అనురాధ బటానా (నీతి ఆయోగ్), ధీరేంద్ర కుమార్ (=xజ), ప్రదీప్ కుమార్ (ప్రజా పంపిణీ), డా. సాక్షి భదౌరియా (పశుసంవర్ధక శాఖ).

జీహెచ్ఎంసీ తీరుపై హైకోర్టు ఆగ్రహం.. కూల్చివేతలపై ప్రశ్నల వర్షం

'నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించడం మీరే చేసి, ఇప్పుడు మళ్లీ వాటిని కూల్చివేయమని అడగడమేంటి' అంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణ అనుమతులు, కూల్చివేతల విషయంలో జీహెచ్ఎంసీ వైరుధ్యపూరిత వైఖరిని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది.మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డిఫెన్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సొసైటీ పరిధిలోని ప్లాట్లలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలను సవాల్ చేస్తూ నర్సింహారెడ్డి తదితరులు పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు, సొసైటీకి చెందిన 6,039 చదరపు గజాల స్థలంలో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ నిర

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
ఆదివారం 01 - 11 - 2026

కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా

ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు



అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది.అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.



మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది.

అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.డీఫ్రాస్ట్ డ్రైయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రైయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండివెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
ఆదివారం 01 - 11 - 2026

ఒక్కప్రకటన.. రూ. 11.5 లక్షల కోట్లు నష్టం

52 ఏళ్ల తర్వాత ఇంటెల్ భారీ పతనం

వెనుక జరిగిందిదే



ప్రపంచ దిగ్గజ సెమీకండక్టర్ తయారీ సంస్థ ఇంటెల్ శుక్రవారం (అక్టోబర్ 30) నాడు వాల్ స్ట్రీట్ చరిత్రలోనే అత్యంత ఘోరమైన పతనాన్ని మూటగట్టుకుంది. కంపెనీ షేరు ఒక్కరోజే ఏకంగా 29 శాతం పడిపోయి, సంస్థ మార్కెట్ విలువలో సుమారు ₹137 బిలియన్ల నుండి ₹140 బిలియన్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 11.5 లక్షల కోట్ల నుండి రూ. 11.7 లక్షల కోట్లు) ఆవిరైపోయాయి. రాబోయే డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి వాల్ స్ట్రీట్ విశ్లేషకుల అంచనాల కంటే చాలా తక్కువగా నిరాశాజనకమైన రాబడి, ఆదాయ అంచనాలను వెల్లడించడమే ఈ భారీ పతనానికి ప్రధాన కారణమైంది. గురువారం వెలువరించిన నివేదిక ప్రకారం.. డిసెంబర్ త్రైమాసికంలో తమ ఆదాయం ₹15 బిలియన్ల నుంచి ₹16 బిలియన్ల మధ్య మాత్రమే ఉండవచ్చని ఇంటెల్ వెల్లడించింది. అయితే వాల్ స్ట్రీట్ విశ్లేషకులు కనీసం ₹17 బిలియన్ల నుండి ₹18 బిలియన్లకు పైగా రాబడిని ఆశించారు. అలాగే సర్దుబాటు చేసిన ఒక్కో షేరు ఆదాయం 43 సెంట్లుగా ఉంటుందని విశ్లేషకులు భావించగా, ఇంటెల్ కేవలం 25 సెంట్లు మాత్రమే సాధించగలమని అంచనా వేసింది. దీనికితోడు ప్రస్తుత సంపత్సరంలో కంపెనీ నుండి ఎటువంటి సానుకూల నగదు ప్రవాహం ఉండబోదని ఇంటెల్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ డేవిడ్ జిన్స్నర్ స్పష్టం చేయడం ఇన్వెస్టర్లలో భయాందోళనలను పెంచింది. నమ్మిన టెక్నాలజీ నట్టేట ముంచితే.. తల బాదుకుంటున్న అమెరికా. బ్లడ్‌బాత్.. ఇంటెల్ మొత్తం త్రైమాసిక ఆదాయంలో దాదాపు సగం పర్సనల్ కంప్యూటర్ చిప్‌ల నుంచే వస్తుంది. అయితే కార్పొరేట్ ఐటీ బడ్జెట్‌లు తగ్గడం మరియు సాధారణ మెమరీ చిప్‌ల ధరలు విపరీతంగా పెరగడం పీసీ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్స్‌లో వాడే అధిక బ్యాండ్‌విడ్త్ మెమరీ చిప్‌ల తయారీ వైపు మెమరీ కంపెనీలు మళ్లడంతో, సాధారణ పీసీ మెమరీ లభ్యత తగ్గి ధరలు ఆకాశాన్ని తాకాయి. దీంతో వినియోగదారులు పీసీల కొనుగోలును వాయిదా వేసుకోవడంతో డిమాండ్ పడిపోయింది. గత సెప్టెంబర్ త్రైమాసికంలో పీసీ చిప్‌ల విక్రయాలు 5 శాతం తగ్గగా, ప్రస్తుత త్రైమాసికంలో ఇవి 20 శాతానికి పైగా తగ్గుతాయని కంపెనీ అంచనా వేసింది. గ్లోబల్ సెమీకండక్టర్ రంగానికి విస్తరించిన అమ్మకాల విలయం: ఇంటెల్ ఫలితాల ప్రభావం సమగ్ర సెమీకండక్టర్ మరియు టెక్నాలజీ రంగాన్ని కుదిపేసింది. యుఎస్ చిప్ స్టాక్స్: ఏఎమ్‌డి షేరు 9.39%, ఎన్విడియా 3.43% క్షీణించగా; ఆర్మ్, క్వాల్‌కామ్, బ్రాడ్‌కామ్ మరియు మైక్రాన్ షేర్లు 2% నుండి 10% వరకు పడిపోయాయి. సర్వర్ తయారీదారులు: డెల్, హెచ్‌పీఈ , సూపర్ మైక్రో కంప్యూటర్ షేర్లు 6% నుండి 10% వరకు నష్టపోయాయి. గ్లోబల్ మార్కెట్లు: యూరప్‌లో 600 టెక్నాలజీ ఇండెక్స్ 2% తగ్గగా, నెదర్లాండ్స్ దిగ్గజం 4.6% మరియు యూఎస్-లిస్టెడ్ ఫాబీజ షేర్లు 3.3% నష్టపోయాయి. కంపెనీ పునరుద్ధరణ, ఏఐ తయారీ రంగానికి కొత్త సీఈఓ లిప్-బు టాన్ ఆధ్వర్యంలో ఇంటెల్ భారీగా వ్యయం చేస్తున్న తరుణంలో, పీసీ రంగానికి ఏర్పడిన ఈ సుదీర్ఘ మందగమనం కంపెనీ భవిష్యత్తుపై పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లకు గుడ్ న్యూస్.. వారికి పీఎఫ్, ఇన్సూరెన్స్..!



దేశంలోని లక్షలాది మంది గిగ్ వర్కర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి పండుగకు ముందు గిగ్, డెలివరీ ప్లాట్‌ఫారమ్ వర్కర్లకు అదిరిపోయే న్యూస్ చెప్పింది. ఆన్‌లైన్ డెలివరీలు, క్యాబ్ సర్వీసులు అందిస్తూ ఎలాంటి ఆర్థిక భద్రత లేకుండా కష్టపడుతున్న వర్కర్ల సంక్షేమం కోసం కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ 'నేషనల్ సోషల్ సెక్యూరిటీ బోర్డ్'ను ఏర్పాటు చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. స్విగ్గీ, జొమాటో, ఉబర్, ఓలా, ర్యాపిడో లాంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై ఆధారపడి పనిచేసే వర్కర్లతో పాటు, ఇతర అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఈ నిర్ణయంతో లబ్ధి పొందనున్నారు. ఇప్పటివరకు ఉద్యోగులకు మాత్రమే పరిమితమైన గ్రాఖీ, ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రత సౌకర్యాలు ఉండేవి. ఇప్పుడు గిగ్ వర్కర్లకు కూడా వర్తింపజేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ 2020 చట్టం కింద ఏర్పాటైన ఈ బోర్డుకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ స్వయంగా అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. ఈ బోర్డులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో పాటు, ప్రముఖ కంపెనీల నుంచి 5 మంది, వర్కర్ల తరఫున 5 మంది ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు. అంతేకాకుండా అధికారులు, సివిల్ సొసైటీ సభ్యులు, కార్మిక సంఘాల నేతలు కూడా ఇందులో భాగస్వాములుగా ఉంటారని కేంద్రం తెలిపింది. గంటలో రూ. 9 వేల కోట్లు ఔట్.. స్విగ్గి షేర్లు దారుణ పతనం వెనుక జరిగింది ఇదే.. ఈ బోర్డు సంవత్సరానికి కనీసం 3 సార్లు సమావేశమై, గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం కొత్త పథకాలను రూపొందిస్తుందని కేంద్రం తెలిపింది. ఆ సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులు ఎక్కడి నుంచి రావాలి, వాటిని ఎలా ఖర్చు చేయాలి అనే అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి తగిన సలహాలు, సిఫార్సులు చేయనుంది. ప్రస్తుతం ఎలాంటి కొత్త పథకాలను ప్రకటించనప్పటికీ భవిష్యత్తులో కార్మికులకు మేలు చేసే స్కీమ్స్ రూపొందించేందుకు ఈ బోర్డు ఒక బలమైన వేదిక కానుంది. సాంప్రదాయ ఆఫీసు ఉద్యోగాలకు బదులుగా తమకు నచ్చిన సమయంలో స్వతంత్రంగా పనిచేస్తూ డబ్బు సంపాదించే వారిని గిగ్ వర్కర్లు గా వ్యవహరిస్తారు. ఇక జొమాటో, ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి డిజిటల్ యాప్‌ల ద్వారా ఉపాధి పొందే వారిని ప్లాట్‌ఫారమ్ వర్కర్లుగా పిలుస్తారు. ఎలాంటి సామాజిక భద్రత లేకుండా ఎంతో శ్రమిస్తున్న వీరికి పీఎఫ్, ఆరోగ్య భద్రత కల్పించాలని ఏళ్ల తరబడి డిమాండ్ ఉంది. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం ఈ బోర్డు ఏర్పాటు ద్వారా వారి చిరకాల కోరికను నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తోంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఖాతాదారులకు షాకిచ్చిన యాక్సిస్ బ్యాంక్.. ఛార్జీలు పెంపు..!



యాక్సిస్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ బ్యాంక్ పొదుపు, జీతం ఖాతాలపై ఫీజులు, ఛార్జీలలో సవరణ చేసింది. సవరించిన ఛార్జీలు, ఫీజులు 2026 డిసెంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. కనీస నిల్వ నిర్వహించకపోవడం, నగదు లావాదేవీలు, చెక్కు రిటర్న్‌లు, రిలేషన్‌షిప్ విలువ అవసరాలు, రివార్డ్ పాయింట్లలో మార్పులు చేసింది. సవరించిన ఫీజు విధానం ప్రకారం సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాలలోని కస్టమర్ల కోసం దేశీయ పొదుపు ఖాతాలలో సగటు నెలవారీ నిల్వ) నిర్వహించనందుకు విధించే గరిష్ట నెలవారీ సేవా ఛార్జీ పెరుగనుంది. అవసరమైన వీడీలో లోటుపై 6% చొప్పున ఈ ఛార్జీని లెక్కించనున్నారు. మెట్రో, పట్టణ, సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో గరిష్ట ఛార్జీ ఇప్పుడు రూ.600కు పరిమితం చేశారు. ప్రస్తుతం మెట్రో, పట్టణ ప్రాంతాలకు గరిష్ట ఛార్జీ రూ.600, సెమీ-అర్బన్ ప్రాంతాలకు రూ.300, గ్రామీణ ప్రాంతాలకు రూ.150గా ఉంది. ప్రవాస భారతీయుల ఈజీ యాక్సెస్, దానికి సమానమైన ఖాతాల కోసం ప్రస్తుతం మెట్రో, పట్టణ శాఖలకు రూ.600, సెమీ-అర్బన్, గ్రామీణ శాఖలకు రూ.300గా ఉన్న పరిమితికి బదులుగా అన్ని ప్రాంతాలలో గరిష్ట ఛార్జీ రూ.600గా ఉంటుంది. అవసరమైన బ్యాలెన్స్ నిర్వహించనందుకు ఎలాంటి కనీస ఛార్జీ ఉండదు. ఈ నిబంధన దేశీయ, ఎన్నారై ఈజీ యాక్సెస్, దానికి సమానమైన ఖాతాలకు వర్తిస్తుంది. జీతం పొందే కస్టమర్లకు వర్తించదు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచిన ప్రముఖ ఎన్బీఎఫ్సీ సంస్థ..! యాక్సిస్ బ్యాంక్, ప్రైమ్, ప్రెస్టీజ్, ప్రయారిటీ, సంపన్, అడ్వాంటేజ్, అరైజ్ ఉమెన్స్, బర్గుండి వంటి కేటగిరీల కింద ఉన్న దేశీయ, ఎన్నారై ఖాతాల కోసం టోటల్ రిలేషన్‌షిప్ వాల్యూ కూడా సవరించింది. ప్రస్తుత విధానం ప్రకారం 75 శాతంతో పోలిస్తే, కస్టమర్లు ఇప్పుడు నిర్దేశించిన టీఆర్వీలో 100% నిర్వహించాల్సి ఉంటుంది. సవరించిన విధానం ప్రకారం వినియోగదారులు మూడు ఉచిత నగదు లావాదేవీలు లేదా రూ.1 లక్ష వరకు లావాదేవీలు, ఈ రెండింటిలో ఏది ముగిస్తే అది చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న పరిమితి నాలుగు లావాదేవీలు లేదా రూ.1 లక్ష ఈ రెండింటిలో ఏది ముగిస్తే అది. ప్రస్తుతం కస్టమర్ల నుంచి మొదటి చెక్ రిటర్న్‌కు రూ.50, రెండవ రిటర్న్ నుండి రూ.100 వసూలు చేస్తున్నారు. డిసెంబర్ 1 నుంచి ప్రతి రిటర్న్‌కు ఛార్జీ స్థిరంగా రూ.200గా ఉంటుంది. ఎన్నారై బర్గుండి, ప్రయారిటీ, ప్రెస్టీజ్, ప్రైమ్ ఖాతాదారులకు డెలివరబుల్ రిటర్న్ ఛార్జీలు ప్రతి రిటర్న్‌కు రూ.50 నుంచి రూ.500కు పెరగనున్నాయి. సవరించిన విధానం ప్రకారం, యాక్సిస్ బ్యాంక్ బర్గుండి, ప్రయారిటీ, ప్రెస్టీజ్, ప్రైమ్ ఎన్నారై ఖాతాలతో పాటు ఈజీ ఎన్నారై ఖాతాలకు కూడా ఎడ్జ్ రివార్డ్ పాయింట్లను నిలిపివేస్తుంది. ఈ కస్టమర్లు ప్రస్తుతం ఉన్న ఎడ్జ్ రివార్డ్స్ ప్రోగ్రామ్ కింద పాయింట్లను సంపాదించడానికి అర్హులు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

రైతుల ఖాతాల్లోకి రూ.7 వేలు.. మీకు వచ్చాయో లేదో ఇలా చెక్ చేసుకోండి..!



ఏపీ రైతులకు గుడ్ న్యూస్ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల చేసింది. పీఎం కిసాన్ 24వ విడత రూ.2 వేలు కలుపుకుని అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో రూ.7 వేలు జమ చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో రెండో విడతగా రాష్ట్ర వాటాగా రూ.2,234.03 కోట్ల నగదును విడుదల చేసింది. రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు 24 గంటలల్లో వ్యవధిలోనే 99.44 శాతం మంది రైతుల ఖాతాలో ఈ ఆర్థిక సాయం జమ కానుంది.కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద రూ.2 వేలు జమ చేయగా.. కూటమి ప్రభుత్వం రూ.5 వేలు రిలీజ్ చేసింది. అర్నబ్ తుఫాన్ క్రమంలో పంటకు నష్టం జరిగిన పరిస్థితుల్లో రైతులకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడనుంది. రాష్ట్రంలో 46,85,838 మంది రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు జమ అయినట్లు తెలుస్తోంది. వివిధ సాంకేతిక కారణాలతో కేవలం 17,828 మంది రైతుల ఖాతాల్లో నగదు జమ కాలేదని సమాచారం. త్వరితగతిన సాంకేతిక సమస్యల్ని పరిష్కరించి మిగిలిన రైతులకూ ఈ నిధులు విడుదల చేయనున్నారు. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. దీంతో ప్రత్యేక కార్యక్రమాలు, సభలు లేకుండా ఏపీ ప్రభుత్వం నిధులను విడుదల చేశారు. ఇక 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను జూన్ 20న చంద్రబాబు విడుదల చేసిన సంగతి తెలిసిందే. పీఎం కిసాన్ డబ్బులు వచ్చేశాయ్.. 9.34 కోట్ల మంది రైతులకు రూ.2 వేలు చొప్పున జమ.. వెంటనే ఇలా చెక్ చేసుకోండి.. రాష్ట్రంలోని 46,85,838 రైతు కుటుంబాలకు రూ.3,125 కోట్ల ఆర్థిక సాయం అందించింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు, కేంద్ర వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇందులో కేంద్రం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు అందిస్తుండగా.. కూటమి ప్రభుత్వం రూ.14 వేలు చెల్లిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకాన్ని గత ఏడాది ఆగస్టులో ప్రారంభించారు. గత ఆర్థిక సంవత్సరం 2025-26లో కేంద్ర, రాష్ట్ర వాటా కలిపి రూ.8,895 కోట్లు రైతులకు చెల్లించారు. ఈ రోజు విడుదల చేసిన నగదుతో కలిపి రూ.రూ.15,236.35 కోట్లు చెల్లించారు. అన్నదాత సుఖీభవ నిధులు మీ బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయో లేదు సింపులుగా తెలుసుకోవచ్చు. మీరు వెబ్ సైట్ కు వెళ్లాలి. అక్కడ ఆర్థిక సంవత్సరం ఎంపిక చేసుకోవాలి. రైతు ఆధార్ నంబర్ అంటే పాస్ బుక్ ఎవరి పేరు ఉందో ఆ రైతు ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి. క్యాప్చె ఎంటర్ చేసి సెర్చ్ పై క్లిక్ చేయాలి. అంతే మీకు డబ్బులు వచ్చాయా రాలేదా అని తెలిసిపోతుంది. ఇక పీఎం కిసాన్ పథకాన్ని 2019లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ పథకంలో భాగంగా నాలుగు నెలలకు రూ.2 వేలు చొప్పున సంవత్సరానికి రూ.6 వేలు విడుదలల చేస్తున్నారు. తెలంగాణలో పీఎం కిసాన్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా సంవత్సరంలో ఎకరాకు రూ.12 వేలు అందిస్తోంది. సీజన్ రూ.6 వేల చొప్పున రైతు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. త్వరలో యాసంగి సీజన్ కు సంబంధించి రైతు భరోసా విడుదల చేయాల్సి ఉంది. దీనిపై ఎలాంటి అప్డేట్ లేదు. రైతులకు గుడ్ న్యూస్.. ఆ తేదీనే అన్నదాతల ఖాతాల్లోకి రూ.6 వేలు జమ..! డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే.

కివీస్‌పై భారీ ఓటమి.. కెప్టెన్ అయ్యర్ కెప్టెన్సీపై నీలినీడలు



భారత టీ20 జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యూజిలాండ్‌తో ఆక్లాండ్‌లో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 87 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలవడంతో, అయ్యర్ కెప్టెన్సీతో పాటు అతని బ్యాటింగ్ ఫామ్‌పైనా ప్రశ్నలు మొదలయ్యాయి.ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ ఇప్పటికే వరుసగా మూడు విజయాలతో కైవసం చేసుకుంది. అయితే, శుక్రవారం నాటి మ్యాచ్‌లో ఓటమి తీరు జట్టులోని కొన్ని లోపాలను స్పష్టంగా బయటపెట్టింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. గ్లెన్ ఫిలిప్స్ (49 బంతుల్లో 107), మైఖేల్ బ్రేస్‌వెల్ (25 బంతుల్లో 65) విధ్వంసకర బ్యాటింగ్‌తో 7 వికెట్ల నష్టానికి 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత్ 172 పరుగులకే కుప్పకూలింది. టీ20 క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా భారత్‌కు ఇది రెండో అతిపెద్ద ఓటమి కావడం గమనార్హం.ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 11 బంతుల్లో 22 పరుగులు చేసి ఆడమ్ మిల్నే బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అంతకుముందే సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వంటి కీలక బ్యాటర్లు త్వరగా ఔట్ కావడంతో ఛేదన కష్టాల్లో పడింది. ఈ దశలో జట్టును ఆదుకోవడంలో కెప్టెన్‌గా అయ్యర్ విఫలమయ్యాడు.అయ్యర్ కెప్టెన్సీ వ్యూహాలపై భారత మాజీ బ్యాటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డెత్ ఓవర్ల కోసం అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్ వంటి స్పెషలిస్ట్ బౌలర్లను కాపాడుకుండా, వారిని ముందుగానే ఉపయోగించడాన్ని కైఫ్ తప్పుబట్టారు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత్ 250కి పైగా పరుగులను మూడుసార్లు ప్రత్యర్థికి సమర్పించుకుందని ఆయన గుర్తుచేశారు.ఇక అయ్యర్ బ్యాటింగ్ ఫామ్ కూడా ఇటీవల ఆందోళనకరంగా మారింది. ఈ నెల ఆరంభంలో వెస్టిండీస్‌పై అజేయ శతకం సాధించిన తర్వాత, అతడు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయాడు. కెప్టెన్‌గా ఇప్పటివరకు 25 టీ20 మ్యాచ్‌లకు సారథ్యం వహించగా, 14 విజయాలు, 9 ఓటములు, 2 ఫలితం తేలని మ్యాచ్‌లు ఉన్నాయి. సిరీస్ గెలిచినప్పటికీ, ఆక్లాండ్‌లో ఎదురైన ఘోర పరాజయంతో అయ్యర్ తీసుకున్న నిర్ణయాలు, వ్యక్తిగత ప్రదర్శన తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

న్యూజిలాండ్ 'ఎ'తో రెండో టెస్ట్: మళ్లీ విఫలమైన జైస్వాల్.. తొలిరోజు ఇండియా 'ఎ' కష్టాలు



న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న భారత 'ఎ' జట్టుకు కష్టాలు కొనసాగుతున్నాయి. న్యూజిలాండ్ 'ఎ'తో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులో తొలి రోజైన శనివారం, భారత 'ఎ' బ్యాటింగ్ లైనప్ తడబడింది. ముఖ్యంగా, టీమిండియా టెస్ట్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ పేలవ ఫామ్ కొనసాగించడం ఆందోళన కలిగిస్తోంది.క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్ మైదానంలో ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో, కివీస్ బౌలర్ ఫ్రేజర్ షీట్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే జైస్వాల్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ఈ పర్యటనలో అతను వరుసగా విఫలమవుతున్నాడు. తొలి అనధికారిక టెస్టులో 17, 5 పరుగులు మాత్రమే చేసిన జైస్వాల్, ఈ మ్యాచ్‌లోనూ నిరాశపరిచాడు. ఆ తర్వాత సాయి సుదర్శన్, యశ్ రాథోడ్, స్మరన్ రవిచంద్రన్ కూడా స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. దీంతో తొలి గంటలోనే భారత్ నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కివీస్ బౌలర్ ఫ్రేజర్ షీట్ మూడు వికెట్లతో భారత టాపార్డర్‌ను దెబ్బతీశాడు.ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేవదత్ పడిక్కల్ ఒంటరి పోరాటం చేశాడు. నిలకడగా ఆడుతూ 80 పరుగులు సాధించాడు. అయితే, సెంచరీకి చేరువవుతున్న సమయంలో బంతిని వికెట్ల మీదకు ఆడుకుని (చాప్డ్ ఆన్) నిరాశగా వెనుదిరిగాడు. పడిక్కల్ అవుటైన తర్వాత, వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్ కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ జోడీ జాగ్రత్తగా ఆడి, 87 బంతుల్లో 23 పరుగులు జోడించి వికెట్ల పతనాన్ని అడ్డుకుంది.న్యూజిలాండ్‌తో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు సన్నాహకంగా ఈ అనధికారిక టెస్టులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కీలక ఓపెనర్ అయిన జైస్వాల్ ఫామ్ కోల్పోవడం భారత జట్టు యాజమాన్యానికి కొత్త తలనొప్పిగా మారింది.

భారత్‌పై కివీస్ కెప్టెన్ శాంట్నర్ అరుదైన ఫీట్.. ఒకే మ్యాచ్‌లో రెండు ఘనతలు!



న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో భారత్‌పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఆక్లాండ్‌లో జరిగిన నాలుగో టీ20లో నితీశ్ కుమార్ రెడ్డి వికెట్‌ను పడగొట్టడం ద్వారా శాంట్నర్ ఈ ఘనతను అందుకున్నాడు.ఈ మ్యాచ్‌కు ముందు వరకు 30 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న తన సహచర ఆటగాడు ఇష్ సోధీని శాంట్నర్ అధిగమించాడు. దీంతో భారత్‌పై అతని వికెట్ల సంఖ్య 32కు చేరింది. ఈ జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన క్రిస్ జోర్డాన్ (24), జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్ (22) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇదే మ్యాచ్‌లో శాంట్నర్ మరో మైలురాయిని కూడా చేరుకున్నాడు. టీ20ల్లో 150 వికెట్లు పూర్తి చేసిన మూడో న్యూజిలాండ్ బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 142 మ్యాచ్‌లలో 151 వికెట్లు పడగొట్టాడు.ఇక, మ్యాచ్ విషయానికొస్తే.. శాంట్నర్ 24 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్, గ్లెన్ ఫిలిప్స్ (107), మైఖేల్ బ్రేస్‌వెల్ (65) చెలరేగడంతో 7 వికెట్లకు 259 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం భారత్‌ను 172/9 స్కోరుకే పరిమితం చేసి 87 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3-1 ఆధిక్యంతో కైవసం చేసుకుంది.

'కల్ట్' రిలీజ్ ట్రైలర్.. రక్తపాతం, భయంకరమైన హత్యలతో విశ్వక్ సేన్ విశ్వరూపం!



జబర్ధ్రీ । టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ మరోసారి దర్శకుడిగా తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కల్ట్' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. భారతీయ సినిమాలో తొలి స్లాషర్ చిత్రంగా ప్రచారం పొందుతున్న ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ లభించింది. థియేటర్లలో విడుదలకు కొన్ని గంటల ముందు చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. కత్తిపోట్లు, కోతలు, భయపెట్టే సన్నివేశాలతో నిండిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి ట్రైలర్‌లో సినిమా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ, ఓ పార్టీలో జరిగే హింసాత్మక ఘటనల గురించి చూపించారు. తాజాగా వచ్చిన రిలీజ్ ట్రైలర్‌లో మాత్రం విశ్వక్ సేన్ పోషించిన డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. గోవాలో స్థానికులు స్థానికేతరులను, ముఖ్యంగా తెలుగు వారిని ఇబ్బందులకు గురిచేయడాన్ని సంకల్ప్ సహించడు. వారిని రక్షించాలనే ఉద్దేశంతో గోవాకు వెళ్లిన అతడి చుట్టూ కథ తిరుగుతుంది. ట్రైలర్ చివర్లో పార్టీలో అతడు సాగించే హత్యాకాండను చూపించారు. యాక్షన్‌తో పాటు స్లాషర్ తరహా సన్నివేశాలు ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సంకల్ప్ నాయక్ పాత్రలో విశ్వక్ సేన్ దూకుడు, క్రూరత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాత్రకు తగ్గట్టుగా ఆయన ఆగ్రహభరితమైన నటన ఆకట్టుకుంటోంది. హింసాత్మక సన్నివేశాలను కూడా ప్రత్యేకమైన శైలిలో, కొంత కార్టూన్ తరహా రూపంలో తెరకెక్కించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ చిత్రంలో మురళీ శర్మ రాజకీయ నాయకుడిగా, శ్రీకాంత్ అయ్యంగార్ సీనియర్ పోలీసు అధికారిగా నటిస్తున్నారు. గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తారక్ సినిమాస్ పతాకంపై సందీప్ కకరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతాన్ని అందించగా, తరుణ్ భాస్కర్ సంభాషణలు రాశారు. విడుదల ట్రైలర్‌లో కనిపిస్తున్న రక్తపాతం, వేగవంతమైన యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మరి 'కల్ట్' ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.



అది సీక్వెల్ కాదు, అక్కడితోనే క్లోజ్.. ధనుష్ 'ఓం' సినిమాపై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఓం -- చాప్టర్ 1 'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి వెల్లడించిన ఆసక్తికరమైన విషయాలు సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. 'ఓం' చాప్టర్ 1, చాప్టర్ 2 సినిమాల మధ్య ఎలాంటి సంబంధం లేదని దర్శకుడు స్పష్టం చేశారు. ఈ సినిమా టైటిల్‌లో 'చాప్టర్ 1' అని ఉన్నప్పటికీ, ఇది రెండు భాగాలుగా కొనసాగే సీక్వెల్ కాదని, మొదటి భాగంతోనే ఈ కథ పూర్తిగా ముగిసిపోతుందని ఆయన వెల్లడించారు. అలాగే తాము ఈ చిత్రాన్ని కేవలం ఒక భాషలో మాత్రమే కాకుండా, ద్విభాషా చిత్రంగా ప్లాన్ చేయనప్పటికీ.. తమిళ మరియు తెలుగు ప్రేక్షకులు ఇద్దరూ దీన్ని తమ సొంత స్ట్రైట్ సినిమా అనే అనుభూతిని పొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నటీనటుల పాత్రలు అంతర్యంత ప్రత్యేకంగా ఉంటాయని దర్శకుడు తెలిపారు. ముఖ్యంగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి (ఏఎస్‌పీ నిత్యా రెడ్డి పాత్రలో) మరియు టాలెంటెడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల ఇద్దరి పాత్రలు వారి ఇప్పటివరకు చేసిన సినిమాలకు, వారి కంఫర్ట్ జోన్‌కు పూర్తిగా భిన్నంగా, ఆపుట్ అండ్ ఆపుట్ కొత్తగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ధనుష్‌తో ఎటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, దిగ్గజ నటుడు సహీదుద్దీన్ ఎ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వండర్‌బార్ ఫిలింస్ మరియు ఆర్‌టేక్ స్టూడియోస్ సంకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

'ఆ సీన్లు నాకూ నచ్చలేదు'.. పెద్ది సినిమాపై జాన్వీ తీవ్ర వ్యాఖ్యలు!



టాలీవుడ్ హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు ఎంతో కాంటినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'పెద్ది'. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన జాన్వీ కపూర్ పాత్రపై గతంలో పలు విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సినిమాలో మహిళలను చూపించిన తీరుపై సోషల్ మీడియాలో చర్చ నడిచింది. ఈ నేపథ్యంలో జాన్వీ కపూర్ ఈ వివాదంపై స్పందించారు. తాజాగా 'కాఫీ విత్ కరణ్' షోలో మాట్లాడిన ఆమె.. సినిమాలో తన రోల్, మహిళలను చూపించిన విధానంపై వచ్చిన విమర్శలు నిజమేనని ఓపెన్‌గా ఒప్పేసుకున్నారు. 'పెద్ది మూవీ చిత్రీకరణ సమయంలోనే కొన్ని సన్నివేశాల విషయంలో అసౌకర్యంగా అనిపించింది. వాటిపై మరింత గట్టిగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసి ఉండాల్సింది. కొన్ని సన్నివేశాల విషయంలో మరింత బలంగా మాట్లాడాల్సింది. కొన్ని సీన్లు నాకూ నచ్చలేదు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు మళ్లీమళ్లీ జరగకుండా చూసుకోవడమే నాకున్న ఏకైక మార్గం. దీని గురించి ఇప్పటివరకూ నేను స్పందించకపోవడానికి కారణం ఏంటంటే.. ఆ సినిమా కోసం చాలా మంది కష్టపడ్డారు. అందుకే మౌనంగా ఉన్నాను' అని తెలిపారు. పెద్ది థియేటర్లలో విడుదలైన తర్వాత జాన్వీ పాత్రపై, ముఖ్యంగా కొన్ని సన్నివేశాలపై ప్రేక్షకుల నుంచి అప్పట్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మహిళలను కొన్ని సీన్లలో చూపించే విధానంపై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విమర్శలపై దర్శకుడు బుచ్చిబాబు సైతం గతంలో స్పందించారు. ఆ తర్వాత వెంటనే స్పందించి వివాదాస్పద సన్నివేశాలను సినిమా నుంచి తొలగించారు.

M/S ACHUKATLA PUBLICATIONS D.NO. 9/1542, M.R. ROAD, GOOTY RS, ANANTHAPUR, ANDHRA PRADESH - 515402.